# ఇంటి నిర్మాణానికి రూ.4 లక్షలు

**పెండింగ్ బిల్లుల విడుదలకు ఆదేశం**

2014-19 మధ్య తెదేపా ప్రభుత్వ హయాంలో మంజూరై... నిర్మాణాలు పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు గత వైకాపా ప్రభుత్వం బిల్లులు చెల్లించకుండా పెండింగ్ పెట్టినట్టు అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఈ బిల్లులు దాదాపు రూ.950 కోట్లు ఉన్నట్టు తెలిపారు. దీనిపై స్పందించిన చంద్రబాబు....ఆ బిల్లుల విడుదలకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన ఇళ్ల స్థలాలకు లబ్ధిదారుల ఎంపికపై రాష్ట్ర ప్రభుత్వం వద్ద ఉన్న వివరాల ఆధారంగా(బ్యాక్ ఎండ్‌లో) మరో మారు తనిఖీ చేయాలని స్పష్టం చేశారు. ఇందులో పేదలకు నష్టం జరగకుండా అన్ని చర్యలూ తీసుకోవాలని సూచించారు. ఆప్షన్-3 కింద చేపట్టిన ఇళ్ల నిర్మాణంలో ఉండే లోపాలను గుర్తించాలని తెలిపారు. పోలవరం ఆర్‌అండ్‌ఆర్ ఇళ్ల నిర్మాణాన్ని తమ శాఖకు అప్పగిస్తే నిర్దేశిత గడువులోగా పూర్తిచేసి నిర్వాసితులకు అందజేస్తామని మంత్రి కొలుసు పార్థసారథి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లగా దానికి ఆయన అంగీకరించారు.

**ఇళ్లు మంజూరై కట్టుకోని వారికి కూడా పీఎంఏవై(2.0) వర్తించేలా ప్రయత్నం: మంత్రి పార్థసారథి**

గృహనిర్మాణంపై సీఎం సమీక్ష అనంతరం వివరాలను ఆ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి మీడియా సమావేశంలో వివరించారు. 'పేదల ఇళ్ల నిర్మాణాన్ని ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. అర్హులైన ప్రతి ఒక్కరికీ 2029 నాటికి ఇళ్లు సమకూర్చాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. వైకాపా ప్రభుత్వంలో చేపట్టిన ఇళ్ల నిర్మాణ తీరులో లోటుపాట్లపై చర్చించారు. రాబోయే వంద రోజుల్లో 1.25 లక్షల ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. మరో 8.25 లక్షల గృహ నిర్మాణాలను ఏడాది కాలంలో పూర్తి చేయాలని మార్గనిర్దేశం చేశారు. కాలనీల్లో కేంద్ర ప్రభుత్వ పథకాలను వినియోగించి రహదారులు, తాగునీరు, విద్యుత్తు తదితర మౌలిక వసతులను దశల వారీగా పూర్తిచేస్తాం. వైకాపా ప్రభుత్వంలో ఇప్పటికే ఇళ్లు మంజూరైన వారికి 2025 మార్చి నుంచి చేపట్టే పీఎంఏవై(పట్టణ)-2.0 పథకం వర్తించదు. కొత్తగా ఎంపిక చేసిన వారికే వర్తింపజేయాలని కేంద్రం స్పష్టం చేసింది. అయితే వైకాపా ప్రభుత్వ హయాంలో ఇళ్లు మంజూరై కోర్టు వివాదాల కారణంగా నిర్మించుకోలేని అమరావతి, రాష్ట్రవ్యాప్తంగా ఇతర ప్రాంతాల్లోని వారికి పీఎంఏవై(పట్టణ)-2.0 కింది ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తోంది. అదేవిధంగా వైకాపా ప్రభుత్వంలో ఇళ్లు మంజూరై ఇప్పటికీ కట్టుకోని వారికి కొత్త పథకం వర్తించేలా కేంద్రాన్ని ఒప్పించేందుకు ప్రయత్నిస్తాం. ఈ పథకంపై కేంద్రం పూర్తి స్థాయి మార్గదర్శకాలు విడుదల చేసిన తర్వాత వీటిపై తదుపరి చర్యలు తీసుకుంటాం' అని మంత్రి పార్థసారథి తెలిపారు.

# సభకు సీఎం వాస్తవాలే చెప్పాలి

- మొదటి పేజి తరువాయి

'మా ప్రభుత్వం రూ.30 వేల కోట్ల రుణం వదులుకునేందుకు సిద్ధపడిందే కానీ, విద్యుత్ సంస్కరణలను అమలు చేసేందుకు నిర్ణయించలేదు. ఇదే విషయాన్ని సభలో మేము చెబితే.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఏదో తవ్వి తీసినట్లు అసలు విషయాన్ని వదిలేసి ఒప్పందంలోని మిగిలిన అంశాలను చదివి వినిపించారు' అని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే జి.జగదీశ్‌రెడ్డి విమర్శించారు. బడ్జెట్ పద్దులపై సోమవారం శాసనసభలో ఆయన మాట్లాడారు. 'గృహావసరాలకు మీటర్లు పెట్టాలని ఒప్పందం జరిగింది. అందులో వ్యవసాయ పంపుసెట్లకు మినహా అనే విషయం స్పష్టంగా ఉంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తనకు వీలుగా దాన్ని విస్మరించి మిగిలిన విషయాలను చదివారు. సభకు వాస్తవాలే చెప్పాలి. అప్పులు తెచ్చామంటున్నారు.. అవును తెచ్చాం. తెలంగాణ వచ్చినప్పుడు చాలినంత విద్యుత్ లేదు. ఉత్పత్తి చేయాలి, సామర్థ్యాన్ని పెంచాలి. అవి ఎలా వస్తాయి. అందుకే అప్పులు చేశాం. విద్యుత్ ప్లాంట్ల నిర్మాణానికి ఒప్పందం చేసుకున్న తరవాత జాతీయ హరిత ట్రైబ్యునల్‌లో కేసులు దాఖలయ్యాయి. తర్వాత కరోనా.. ఇలా ఒకదాని తరవాత మరో సమస్యలు వచ్చాయి. ఆలస్యానికి అవి కూడా కారణాలు.

**పెరిగిన తలసరి విద్యుత్ వినియోగం..**

రాష్ట్రం ఏర్పడినప్పుడు 7,778 మెగావాట్ల విద్యుత్ అందుబాటులో ఉంటే మా పదవీ కాలంలో దాన్ని 19,483 మెగావాట్లకు పెంచాం. విభజన సమయానికి రాష్ట్రంలో 74 మెగావాట్ల సోలార్ విద్యుత్ సామర్థ్యం ఉంటే మేము దాన్ని 5,661 మెగావాట్లకు తీసుకొచ్చాం. 2014లో తలసరి విద్యుత్ వినియోగం 1,196 యూనిట్లు ఉంటే దాన్ని 2,349 యూనిట్లకు పెంచాం. రాష్ట్రం ఏర్పడినప్పుడు ఉన్న 400, 220, 132 కేవీ సబ్‌స్టేషన్ల నుంచి కొత్త లైన్లను భారీగా ఏర్పాటు చేశాం. అందుకోసం అప్పులు తెచ్చాం. రుణాలు తీసుకురాకుండా మంత్రాలతో వాటన్నింటిని ఏర్పాటు చేయలేం కదా.

**కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు లంచాలిస్తాయా?**

బీహెచ్‌ఈఎల్‌తో ఒప్పందం చేసుకుంటే తప్పు పడుతున్నారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు ఎక్కడైనా లంచాలు ఇస్తాయా. ఏం మతలబులు ఉంటాయో మాకు తెలియదు. అవేవో మీకే బాగా తెలుసనుకుంటా. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మేము ఇచ్చిన ధరల కన్నా రూ.వందల కోట్లు అదనంగా చెల్లించేలా ఒప్పందాలు చేసుకుంది. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలకు నామినేషన్ ప్రాతిపదికన ప్రాజెక్టులు అప్పగించవచ్చు. టెండర్లు లేకుండా మీరు కూడా ఇవ్వండి, మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. ఎన్టీపీసీతో పీపీఏ చేసుకోలేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి చెప్పారన్న విషయాన్ని పత్రికల్లో చదివాను. అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు అవుతోంది ఇంత వరకు ఆ విషయాన్ని పట్టించుకోలేదు" అని జగదీశ్‌రెడ్డి విమర్శించారు.

# రద్దీ రహదారుల అభివృద్ధి

- మొదటి పేజి తరువాయి

కచ్చితంగా ఎంత ట్రాఫిక్ రద్దీ ఉంది, వాటిలో కార్లు, లారీలు, బస్సులు వంటి వాహనాలు నిత్యం సగటున ఎన్ని ప్రయాణిస్తున్నాయి, ఆయా రహదారుల విస్తరణకు ఎంత వ్యయమవుతుంది.. తదితరాలన్నింటిపై డీపీఆర్ సిద్ధం చేయాల్సి ఉంటుంది. ఇందుకు సలహా సంస్థను ఎంపిక చేయాలని భావిస్తున్నారు. వాహన రద్దీ అధికంగా ఉన్న రాష్ట్రరహదారుల (ఎస్‌హెచ్) విస్తరణ, పునరుద్ధరణ (రెన్యువల్)పై కూటమి ప్రభుత్వం దృష్టిసారించింది. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్య (పీపీపీ) విధానంలో విస్తరించడంపై కసరత్తు చేస్తోంది. ఇటీవల రహదారులు, భవనాల శాఖ (ఆర్‌అండ్‌బీ)పై సీఎం వద్ద జరిగిన సమీక్షలో.. రాష్ట్ర రహదారుల అభివృద్ధికి ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. దీంతో అధికారులు వీటిపై పలు ప్రతిపాదనలు సిద్ధంచేస్తున్నారు. ముఖ్యంగా వాహన రద్దీ ఎక్కువగా ఉన్న రోడ్లను ఎంపికచేసి, వాటిని 7-10 మీటర్ల మేర విస్తరించేందుకు ప్రతిపాదిస్తున్నారు. టెండర్లు పిలిచి, గుత్తేదారులకు ఆయా రహదారుల విస్తరణతోపాటు కొంతకాలం నిర్వహణ కూడా అప్పగించనున్నారు. ఇందుకయ్యే వ్యయాన్ని గుత్తేదారు టోల్ రూపంలో వసూలు చేసుకునేందుకు వీలుకల్పించే అవకాశాలను పరిశీలిస్తున్నారు. ఒకవేళ విస్తరణకు అయ్యే వ్యయం మేరకు టోల్ వచ్చే అవకాశం లేకపోతే.. ఆ మిగిలిన మొత్తాన్ని వయబులిటీగ్యాప్ ఫండ్ రూపంలో ప్రభుత్వం సర్దుబాటు చేసేలా చూడాలని భావిస్తున్నారు.

రాష్ట్ర రహదారుల్లో కొన్నింటి పునురుద్ధరణకు కూడా పీపీపీ విధానం అమలు చేస్తే ఎలా ఉంటుందనేది పరిశీలిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 12,592 కి.మీ. మేర రాష్ట్ర రహదారులు ఉన్నాయి. వీటిలో ఏటా సగటున 2,500 కి.మీ.మేర పునరుద్ధరణ చేయాలి. అంటే గత ఐదేళ్లలో కలిపి మొత్తం 12,592 కి.మీ.మేర పునరుద్ధరణ జరగాల్సి ఉంది. వైకాపా ప్రభుత్వం ఒక్క ఏడాది మాత్రమే 2,329 కి.మీ. మేర పునరుద్ధరణ చేసి చేతులు దులిపేసుకుంది. ఇందుకు రూ.2 వేల కోట్ల బ్యాంకు రుణం తీసుకోగా.. దానిని చెల్లించేందుకు పెట్రోల్, డీజిల్‌పై లీటరుకు రూపాయి చొప్పున రహదారి అభివృద్ధి సెస్ విధించింది. ఈ రూపంలో ఏటా రూ.600 కోట్ల చొప్పున 2021 నుంచి వాహనదారులపై భారం వేసింది. గత ప్రభుత్వంలా కాకుండా ఆయా రహదారులను క్రమం తప్పకుండా ఏటా రెన్యువల్ చేయాలని కూటమి ప్రభుత్వం భావిస్తోంది.

**తెరపైకి పాత ప్రతిపాదన..**

ప్రస్తుత ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్.. గతంలో ఆర్‌అండ్‌బీ ముఖ్య కార్యదర్శిగా ఉన్నప్పుడు ఆయన నేతృత్వంలో రహదారుల అభివృద్ధికి ఓ నివేదిక రూపొందించారు. గనులు, రవాణాశాఖల ద్వారా ప్రభుత్వానికి వచ్చే రాబడిలో చెరో 10 శాతం చొప్పున రహదారుల అభివృద్ధికి కేటాయించాలని సూచించారు. అలాగైతే అన్ని రహదారులను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయొచ్చని 2018-19లో నివేదిక రూపొందించారు. ఇప్పుడీ నివేదిక అంశాన్ని కూడా త్వరలో సీఎం వద్ద జరిగే సమావేశంలో ప్రస్తావించే అవకాశం ఉందని తెలుస్తోంది.

# విద్యుత్ ప్లాంట్ల నిర్మాణంలో కుంభకోణం

**జైపాల్‌రెడ్డి కృషితోనే అదనపు విద్యుత్**

రాష్ట్ర పునర్విభజన చట్టం ప్రకారం జనాభా ప్రాతిపదికన కాకుండా వినియోగం ప్రాతిప దికన తెలంగాణకు అదనంగా విద్యుత్ వచ్చేలా అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్, యూపీఏ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీలను జైపాల్‌రెడ్డి ఒప్పించారు. తెలంగాణకు అను కూలంగా మౌఖిక ఉత్తర్వులు ఇప్పించారు. తెలంగాణకు 36 శాతం, ఆంధ్రప్రదేశ్‌కు 64 శాతం విద్యుత్ కేటాయించాలని చట్టంలో పేర్కొన్నారు. అయితే జైపాల్‌రెడ్డి కృషితోనే తెలంగాణకు 53.46 శాతం కేటాయింపు జరిగింది. తెలంగాణను చీకట్ల నుంచి కాపాడింది జైపాల్‌రెడ్డి మాత్రమే. మీరు కాదు.

**ఇండియాబుల్స్‌ను కాపాడేందుకే..**

గుజరాత్‌కు చెందిన ఇండియాబుల్స్ సంస్థను కాపాడేందుకు అప్పటి తెలంగాణ ప్రభుత్వం కాలం చెల్లిన సబ్-క్రిటికల్ టెక్నాలజీ విధానంలో విద్యుదుత్పత్తికి బీహెచ్‌ఈఎల్‌తో ఒప్పందం చేసుకుంది. సబ్-క్రిటికల్ విధానంలో విద్యుదుత్పత్తి నిమిత్తం పరికరాల తయారీకి ఇండియాబుల్స్-బీహెచ్‌ఈఎల్ ఒప్పందం చేసుకున్నాయి. ఈలోగా కేంద్రం నిబంధనలు మార్చి.. సూపర్ క్రిటికల్ విధానంలోనే విద్యుదుత్పత్తి చేయాలని స్పష్టం చేసింది. ఇండియాబుల్స్ తీవ్రస్థాయిలో నష్టపోయే పరిస్థితి వచ్చింది. అదే సమయంలో తెలంగాణ ప్రభుత్వం ముందుకొచ్చి సబ్-క్రిటికల్ విధానంలో ఉత్పత్తికి బీహెచ్‌ఈఎల్‌తో 2015లో ఒప్పందం చేసుకుంది. దేశవ్యాప్తంగా సోలార్, విండ్, థర్మల్ ఎనర్జీలు విస్తృతంగా అందుబాటులోకి రావటంతో కేంద్ర ప్రభుత్వం 2023లో కొంత వెసులుబాటు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. వాటిని ఇప్పుడు ప్రస్తావిస్తూ 2015లో చేసుకున్న ఒప్పందం సక్రమమని చెప్పటం అర్థరహితం.

**ఎక్కువ ధరకు ఎందుకు ఒప్పందం చేసుకోవాలి?**

ఎన్టీపీసీతో విద్యుత్ కొనుగోలు ఒప్పందంపై రాష్ట్ర ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోలేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి చెప్పినట్టు పత్రికల్లో వచ్చిందని ప్రస్తావిస్తున్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్కతో ఎన్టీపీసీ అధికారులు చర్చించారు. అనుమతులు కూడా ఇచ్చారు. ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో ఒక్కో యూనిట్ కాస్త అటూఇటుగా రూ.5కు లభిస్తోంది. ఈ ప్లాంట్ పూర్తి కావటానికి నాలుగేళ్ల నుంచి ఐదేళ్లు పడుతుంది. పెట్టుబడి, లాభం కలిపితే.. యూనిట్ ధర రూ.8 నుంచి రూ.9 వరకు ఉంటుందని అంచనా. ప్రస్తుతం మార్కెట్‌లో తక్కువకే లభిస్తున్నప్పుడు ఎక్కువకు ఎందుకు ఒప్పందం చేసుకోవాలన్నది ప్రశ్న. ఆరోజు మార్కెట్ ధర ఎంత ఉంటుందో తెలియదు. ఆ అంశంపై అధికారులు అధ్యయనం చేస్తున్నారు. ఎన్టీపీసీ ప్లాంట్ నిర్మాణం రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం కోసం ఏమీ ఆగలేదు. ప్లాంట్ ఏ రాష్ట్రంలో ఏర్పాటు చేస్తే అక్కడ ఉత్పత్తయ్యే విద్యుత్‌లో 85 శాతం ఆ రాష్ట్రానికి సరఫరా చేయాల్సి ఉంటుంది.

# కృష్ణాలో వేగంగా.. గోదావరిలో నెమ్మదిగా..

- మొదటి పేజి తరువాయి

పది రోజుల నుంచి కర్ణాటకలోని తుంగభద్ర, జోగులాంబ గద్వాల జిల్లాలోని జూరాల జలాశయం నుంచి 3.08 లక్షల క్యూసెక్కులు, విద్యుదుత్పత్తి కేంద్రం నుంచి 18,267 క్యూసెక్కులు, సుంకేసుల నుంచి 1.40 లక్షలు మొత్తం 4.67 లక్షల క్యూసెక్కుల నీరు వస్తోంది. శ్రీశైలం జలాశయం పూర్తి సామర్థ్యం 885 అడుగులకు.. సోమవారం సాయంత్రానికి 878.90 అడుగులకు చేరింది. నీటిమట్టం 215 టీఎంసీలు కాగా 182.6050 టీఎంసీలుగా నమోదైంది. దీంతో అధికారులు 3 గేట్లను పది అడుగుల మేర ఎత్తి 76,987 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. తెలంగాణ విద్యుదుత్పత్తి కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, ఏపీ విద్యుదుత్పత్తి కేంద్రం నుంచి 27,823 క్యూసెక్కుల నీటిని నాగర్జునసాగర్‌కు విడుదల చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. రాత్రికి నీటిమట్టం ఇంకా పెరిగితే మరిన్ని గేట్లను ఎత్తనున్నట్లు వారు చెబుతున్నారు. శ్రీశైలం నుంచి వరదనీటి రాక పెరగడంతో సాగర్ జలాశయ నీటిమట్టం 512 అడుగులకు చేరింది. సాగర్ నుంచి ప్రధాన విద్యుత్తు కేంద్రం ద్వారా 22,279 క్యూసెక్కులు, కుడికాల్వ ద్వారా 5,944 క్యూసెక్కులు, ఎస్సెల్బీసీ ద్వారా 800 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. సాగర్ ప్రధాన విద్యుత్తు కేంద్రంలో సోమవారం నుంచి విద్యుదుత్పత్తి పున:ప్రారంభమైంది.

**భిన్నంగా గోదావరిలో పరిస్థితి**

గోదావరిలో మాత్రం పరిస్థితి భిన్నంగా ఉంది. ప్రాణహిత నుంచి మేడిగడ్డ బ్యారేజీకి 5.12 లక్షల క్యూసెక్కుల వరద రాగా మొత్తం దిగువకు వదులుతున్నారు. ఇంద్రావతి నుంచి వచ్చే వరద కూడా కలిపి సమక్క బ్యారేజీ(తుపాకులగూడెం) దగ్గర 8.56 లక్షల క్యూసెక్కులు, శబరి నుంచి వచ్చే వరద కలిపి దుమ్ముగూడెం వద్ద 9.52 లక్షల క్యూసెక్కుల వరద నీటిని దిగువకు వదులుతున్నారు. ధవళేశ్వరం నుంచి 14.83 లక్షల క్యూసెక్కుల వరద నీరు సముద్రంలోకి వెళ్తోంది. అయితే ప్రధాన గోదావరిలో ఎగువన వరద తక్కువగా ఉండటంతో శ్రీరామసాగర్ నీటిమట్టం నెమ్మదిగా పెరుగుతోంది. సింగూరు, నిజాంసాగర్‌దీ ఇదే పరిస్థితి.

**భద్రాచలం వద్ద గోదావరి వరద తగ్గుముఖం**

భద్రాచలం వద్ద గోదావరి వరద తగ్గుముఖం పట్టింది. సోమవారం రాత్రి 9 గంటలకు 42.9 అడుగులకు చేరడంతో మొదటి ప్రమాద హెచ్చరికను ఉపసంహరించారు. ఎగువ ప్రాంతంలోని కాళేశ్వరం, పేరూరులో వరద నిదానంగా పెరుగుతోంది. ఈ ప్రభావం భద్రాచలంపై పడే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. భద్రాచలంలో గోదావరికి వరద తగ్గినప్పటికీ లోతట్టు ప్రాంతమైన కొత్త కాలనీ ముంపు నుంచి బయటపడలేదు. పునరావాస కేంద్రంలో ఉన్న వరద బాధితులకు అధికారులు భోజన సదుపాయాన్ని కల్పించారు.

## తెలంగాణ రాకపోయి ఉంటే రేవంత్ రెడ్డి ఇంకా చంద్రబాబుతోనే ఉండేవారు

రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడు అయినా... ముఖ్యమంత్రి అయినా అది కేసీఆర్ పుణ్యమేనని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. అసెంబ్లీ ప్రాంగణంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణ ప్రకటన వెనక్కిపోతే ఆరోజు తాము రాజీనామా చేశామని, రేవంత్ రెడ్డి కనీసం డూప్లికేట్ రాజీనామా కూడా చేయలేదని విమర్శించారు. రేవంత్ రెడ్డి లాంటి వాళ్ళు రాజీనామా చేయలేదనే ఆరోజు బలిదానాలు జరిగాయన్నారు. అమరుల లేఖలు చూస్తే బలిదానాలకు కారణం ఎవరో తెలుస్తుందన్నారు.కేసీఆర్‌లా రాజీనామాలు చేసిన చరిత్ర తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడైనా ఉందా? అని ప్రశ్నించారు. తమ పార్టీ అధినేత దీక్షతో తెలంగాణ వచ్చిందన్నారు. 14 ఏళ్ల ఉద్యమంలో రేవంత్ రెడ్డి ఎప్పుడూ తెలంగాణ కోసం పని చేయలేదని విమర్శించారు. కేసీఆర్ తెలంగాణ సాధించకపోతే ఈ రేవంత్ రెడ్డి ఇంకా చంద్రబాబుతో ఉండేవారన్నారు. నాడు ఉద్యమకారులపై రైఫిల్‌తో దాడికి వెళ్లాడని ఆరోపించారు. అలాంటి రేవంత్ తెలంగాణ ఛాంపియన్‌ను తానే అని చెప్పుకోవడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందన్నారు. కేసీఆర్ తెలంగాణ సాధించడం వల్లే రేవంత్ రెడ్డికి పదవులు వచ్చాయన్నారు.జైపాల్ రెడ్డి పెద్ద తెలంగాణవాది తాను చిన్న తెలంగాణవాది అంటూ రేవంత్ మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. తెలంగాణ ఏర్పాటు కోసం జైపాల్ రెడ్డి ఏ పార్టీనైనా ఒప్పించారా? కానీ కేసీఆర్ 36 పార్టీలను ఒప్పించారని చెప్పారు. రాష్ట్రం ఏర్పడుతుందని తెలిశాకే రేవంత్ రెడ్డి తెలంగాణకు అనుకూలంగా మాట్లాడారన్నారు. బీఆర్‌ఎస్ పని అయిపోయిందని ముఖ్యమంత్రి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు.గతంలో కాంగ్రెస్ పార్టీకి ప్రతిపక్ష హోదా కూడా రాలేదన్నారు. మరి ఆ పార్టీ పని అయిపోయిందా? తాము రెండుసార్లు కాంగ్రెస్ పార్టీని ఓడిస్తే ఆ పార్టీ పని అయిపోయిందా? అని ప్రశ్నించారు. ఎంపీ ఎన్నికల్లో గతంలో కాంగ్రెస్ 18 రాష్ట్రాల్లో ఖాతా తెరవలేదని... అప్పుడు ఆ పార్టీ పని అయిపోయిందా? ఇండియా కూటమి 28 పార్టీలతో ఏర్పడింది... కాంగ్రెస్ అందులో గెలిచిన సీట్లు 99 అన్నారు. బీఆర్‌ఎస్ పార్టీకీ మంచి రోజులు వస్తాయని... అధికారం చేపడతామని ధీమా వ్యక్తం చేశారు.

## ఏపీ రాజకీయాల్లో మరో సంచలనం.. విజయమ్మతో టీడీపీ నేత జేసీ ప్రభాకర్‌రెడ్డి భేటీ

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మరో సంచలనం నమోదైంది. వైసీపీ అధినేత వైఎస్ జగన్, ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తల్లి విజయమ్మతో జేసీ బ్రదర్స్‌లో ఒకరైన టీడీపీ సీనియర్ నేత ప్రభాకర్‌రెడ్డి సమావేశమయ్యారు. హైదరాబాద్‌లోని విజయమ్మ ఇంట్లో ఈ సమావేశం జరిగింది. విజయమ్మను ఆప్యాయంగా పలకరించిన జేసీ.. ఆమె యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఇద్దరూ ఆప్యాయంగా మాట్లాడుకున్నట్టు బయటకు వచ్చిన ఫొటోలను బట్టి తెలుస్తోంది. విజయమ్మ, జేసీ కుటుంబం మధ్య బంధుత్వం కూడా ఉండడంతోనే ప్రభాకర్‌రెడ్డి ఆమెను కలిసినట్టు చెప్తున్నారు. ఇద్దరూ చాలాసేపు భేటీ అయినప్పటికీ వారి మధ్య ఏం చర్చకు వచ్చిందన్న విషయాలు మాత్రం తెలియరాలేదు. విజయమ్మ ఆరోగ్యం బాగాలేదన్న సమాచారంతోనే ఆమెను పలకరించేందుకు వెళ్లారని ప్రభాకర్‌రెడ్డి అనుచరులు చెప్తున్నారు. ప్రభాకర్‌రెడ్డి కూడా ఈ విషయమై మాట్లాడకపోవడంతో వారి మధ్య ఏం చర్చకు వచ్చిందన్న అంశం ఉత్కంఠ రేపుతోంది.

## రెండో విడత రుణమాఫీ నిధుల జమ నేడే

- మొదటి పేజి తరువాయి

ఉన్న రుణాల మాఫీకి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిధులు విడుదల చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరు కానున్నారు. రెండో విడతలో సుమారు 7 లక్షల మంది రైతులకు దాదాపు రూ.7 వేల కోట్లు మాఫీ చేసేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది.

**మొదటి విడతలో రూ.6,035 కోట్ల జమ**

మూడు విడతల్లో రుణమాఫీ ప్రక్రియ పూర్తి చేసేలా ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిన విషయం తెలిసిందే. ఈ నెల 19న మొదటి విడత ప్రారంభించింది. అందులో సుమారు 10.83 లక్షల కుటుంబాలకు చెందిన 11.34 లక్షల ఖాతాల్లో రూ.6,035 కోట్లు జమ చేసినట్లు సర్కారు పేర్కొంది. తెల్ల రేషన్‌కార్డు, ఆధార్ నంబరు, ఇతర వివరాలు సరిగా లేకపోవడం, అసలు కంటే వడ్డీ ఎక్కువగా ఉండటం వంటి కారణాలతో పలువురికి నిధులు జమ కాలేదు. ఆదాయ పన్ను చెల్లింపుదారులు, ప్రభుత్వ ఉద్యోగులు, పింఛన్‌దారులను అర్హుల జాబితా నుంచి ప్రభుత్వం తొలగించింది. మొదటి విడతలో రుణమాఫీ కానివారి వినతుల స్వీకరణకు జిల్లా కార్యాలయాలు, మండలాల్లో హెల్ప్‌డెస్కులు ఏర్పాటు చేసింది. మరోవైపు, మండల వ్యవసాయాధికారులు, వ్యవసాయ విస్తరణాధికారులకు పలువురు వినతులు సమర్పించారు. అవి ఇంకా పరిష్కారం కాలేదు. రెండో విడత జాబితాలో నిధుల విడుదల అనంతరం ఈ ప్రక్రియలో ఏమైనా సాంకేతిక సమస్యలు ఉంటే.. స్పష్టత వస్తుందని, వాటిని పరిష్కరించేందుకు అవకాశముందని ప్రభుత్వం భావిస్తోంది.

## జగన్ ను మ్యూజియంలో పెట్టాలి..

- మొదటి పేజి తరువాయి

కూడా కోల్పోయినప్పటికీ ఆయన్ని వదలడంలేదు షర్మిల. ఎక్స్ వేదికగా జగన్ పై తరచూ పంచ్ లు, సెటైర్లు వేస్తున్న షర్మిల తాజాగా మరోసారి ఎక్స్ వేదికగా ఘాటైన వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీకి వచ్చి నిలదీయండని అంటే, చంద్రబాబుకు కొమ్ము కాసినట్లు ఉందా, మీ మూర?త్వానికి మిమ్మల్ని మ్యూజియంలో పెట్టాలని సెటైర్ వేశారు.అద్దంలో చూసుకోమని చెప్పింది అందుకేనని.. మీకు చంద్రబాబు పిచ్చి పట్టుకుందని అన్నారు. అద్దంలో మీకు ఇప్పుడు కూడా చంద్రబాబే కనపడబడుతున్నాడని ఎద్దేవా చేశారు. సోషల్ మీడియాలో తనను కించపర్చేంత ద్వేషం జగన్ కు ఉందని, తనకు ద్వేషం లేదని అన్నారు.కానీ తప్పును తప్పు అని చెప్పే ధైర్యం ఉందన్నారు షర్మిల. ఒక ప్రతిపక్షం మరో ప్రతిపక్షాన్ని ప్రశ్నించకూడదని ఎక్కడైనా ఉందా అని ప్రశ్నించారు. తప్పు చేస్తే ఏ పార్టీనైనా ప్రశ్నించే అధికారం తనకు ఉందని, అది అధికార పార్టీనా.. లేక ప్రతిపక్షమా అన్నది ముఖ్యం కాదని అన్నారు.జగన్ అసెంబ్లీకి వెళ్లకపోవడం తప్పు కాబట్టే తప్పు అన్నామని, చట్ట సభను గౌరవించకపోవడం తప్పు కాబట్టే రాజీనామా చేయమన్నామని అన్నారు. జగన్ మోహన్ రెడ్డి ఏ%ఎంయిుస్త్రుఅ% అసెంబ్లీకి వచ్చి చంద్రబాబును నిలదీయండి అంటే మీకు నేను చంద్రబాబుకు కొమ్ము కాసినట్లు ఉందా..? మీ మూర?త్వానికి మిమ్మల్ని మ్యూజియంలో పెట్టాలి. అద్దంలో చూసుకోమని చెప్పింది అందుకే.. మీకు చంద్రబాబు పిచ్చి పట్టుకుంది. అద్దంలో మీకు ఇప్పుడు కూడా చంద్రబాబే అసలు వైసీపీలో వైఎస్సార్ గారిని, విజయమ్మను అవమానించినవారే కదా పెద్ద వాళ్లని అన్నారు. వైసీపీలో వైఎస్సార్ ని ఎప్పుడో వెళ్లగొట్టారని, ఇప్పుడు ఉన్నది కేవలం వై అంటే వైవీ సుబ్బారెడ్డి, ఎస్ అంటే సాయిరెడ్డి,ఆర్ అంటే రామకృష్ణారెడ్డి మాత్రమే ఉన్నారని అన్నారు. వైఎస్సార్ లాగా అసెంబ్లీలో పోరాడటం జగన్ కు చేత కాదని.. మీకు మీడియా పాయింటే ఎక్కువ అని ఎద్దేవా చేశారు.

## ఇద్దరు ఆర్డీవోలపై వేటు

- మొదటి పేజి తరువాయి

వస్తుందని రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌పీ సిసోదియా సోమవారం ఉత్తర్వులిచ్చారు. ఈ వ్యవహారంలో కీలక పాత్రధారి సీనియర్ అసిస్టెంట్ గౌతమ్‌తేజ్‌ను సస్పెండ్ చేస్తూ, జిల్లా స్థాయిలో ప్రత్యేకంగా ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ ముగ్గురూ వైకాపా నేతలతో అంటకాగుతూ, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబంతో పాటు వారి అనుచరులకు భూములు కట్టబెట్టారన్నది ప్రధాన అభియోగం. నేరపూరిత నిర్లక్ష్యం, భూ రికార్డులను మార్చడం, తప్పుడు నివేదికలు, ఫోర్జరీ సంతకాలు వంటి తీవ్ర నేరారోపణలు ఎదుర్కొంటున్నారు.

**తాజా ఆర్డీవో హరిప్రసాద్..**

ఈయన కర్నూలు ఆర్డీవోగా పనిచేస్తూ సార్వత్రిక ఎన్నికలకు ముందు మదనపల్లెకు బదిలీపై వచ్చారు. ఆర్వో హోదాలో ఎన్నికల్లో వైకాపా నేతలతో అంటకాగారు. వారికి ప్రభుత్వ భూములను ధారాదత్తం చేశారనే ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం ఈ నెల 20న హరిప్రసాద్‌ను బదిలీ చేసి, ఐఏఎస్ అధికారి మేఘస్వరూప్‌ను సబ్‌కలెక్టర్‌గా నియమించింది. 22న ఆయన బాధ్యతలు స్వీకరించాల్సి ఉంది. అంతలోనే, 21న ఆదివారం సెలవు దినమైనప్పటికీ హరిప్రసాద్.. సీనియర్ అసిస్టెంట్ గౌతమ్‌తేజ్‌పై ఒత్తిడి తెచ్చి కార్యాలయానికి రప్పించుకున్నారు. ఉదయం నుంచి రాత్రి 10.45 వరకు పలు దస్త్రాలకు ఆమోదం తెలిపారు. భూముల రికార్డులన్నీ సీనియర్ అసిస్టెంట్ వద్దే ఉంటాయి. వీరిద్దరూ కార్యాలయం నుంచి బయటకు వెళ్లిన అర గంటలోనే దస్త్రాల దహనం ఘటన జరిగింది.

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతన పెంపు సంక్షేమానికి సంబంధించి అసెంబ్లీలో చర్చించాలి.

- హైదరాబాదులో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లుకి వినతి పత్రం అందజేసిన ఐ ఎఫ్ టి యు నాయకులు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 29,**వర్షాకాల అసెంబ్లీ సమావేశాల సందర్భంగా సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతన పెంపు సంక్షేమానికి సంబంధించి శాసన సభ దృష్టికి తీసుకురావాలని పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్ న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లుకి వినతి పత్రం అందజేసినట్లు ఐ ఎఫ్ టి యు అనుబంధం గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి యస్ డి నా సర్ పాషా తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల ప్రధాన సమస్య వేతన పెంపు, సంక్షేమానికి సంబంధించి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చినప్పటి నుండి తమకు ఎంతో కొంత మేలు జరుగుతుందని సింగరేణి వ్యాప్తంగా కాంట్రాక్ట్ కార్మికులు ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారని వీరి జీవన స్థితిగతులు ఆర్థిక పరిస్థితి సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న పినపాక ఎమ్మెల్యేగా వారికి తెలియనివి కావనీ ఈ నేపథ్యం లో వర్షాకాల అసెంబ్లీ సమావేశాల సందర్భంగా సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాల అమలు లేదా రాష్ట్ర ప్రభుత్వ జీవో నెంబర్ 22 ఏదో ఒకటి అమలు చేసి వారి జీతాల పెంపుకు చర్యలు చేపడితే తద్వారా వారి జీవితాలు బాగుపడతాయ ని భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ ఎఫ్ టి యు గా మేము గట్టిగా నమ్ముతున్నామని తమ వంతు కర్తవ్యం గా అసెంబ్లీ సమావేశాలలో ఈ అంశాన్ని సభలో చర్చకు తేవాలని గౌరవ ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కారం దిశగా ఆలోచన చేయాలని, సింగరేణి సి ఎం డి ఎన్ బలరాంతో కూడా మాట్లాడాలని కాంట్రాక్ట్ కార్మికులకు న్యాయం జరిగే అన్ని విధాల ప్రయత్నాలు చేయాలని గౌరవ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుని కోరినట్లు ఆయన తెలిపారు, సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు న్యాయం జరిగే విధంగా చూస్తానని ఆయన హామీ ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## ధాయ్ యాప్ బాధితులు నిర్భయంగా కంప్లైంట్ ఇవ్వండి

- మెప్మా పీడీ రాధమ్మ
- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశాల మేరకు




**పలమనేరు, జూలై 29,సీ కే న్యూస్ :** పలమనేర్ నియోజకవర్గ పరిధిలో డాయ్ యాప్ బాధితులు నిర్భయంగా కంప్లైంట్ ఇవ్వాల్సిందిగా, మెప్మా పిడి రాధమ్మ మరియు పలమనేరు సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ ఈరోజు పలమనేరు మున్సిపాలిటీలోని నీలం సంజీవరెడ్డి కౌన్సిల్ హాల్ నందు ప్రజలకు పిలుపునిచ్చారు. మోసం చేసిన వారు ఎంతటి వారైనా వదిలే ప్రసక్తే లేదని ఈ సందర్భంగా, సిఐ చంద్రశేఖర్ మెప్మా పిడి రాధమ్మ తెలియజేశారు.

మెప్మా తరపున ఎవరెవరు ఈ కేసు నందు ఇన్వాల్వ్మెంట్ ఉన్నారో, వారందరి పైన కలెక్టర్ ఆదేశాల ప్రకారం డిపార్ట్మెంటల్ యాక్షన్ తీసుకోవడం జరుగుతుందని, ఈ సందర్భంగా మెప్మా పిడి రాధమ్మ తెలియజేశారు.

ఈ యాప్ ద్వారా మోసపోయిన బాధితులు చాలామంది వ్రాతపూర్వక కంప్లైంట్ పోలీస్ శాఖ వారు ఇచ్చిన అర్జీలో ఫిలప్ చేసి ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మెప్మా పిడి రాధమ్మ పలమనేర్ సిఐ చంద్రశేఖర్ పాల్గొన్నారు

## డాయ్ యాప్ లో కోటి రూపాయలు పోగొట్టుకున్న పలమనేరు వాసి

**పలమనేరు, జూలై 29, %ఎ౧% న్యూస్.**



పలమనేరులో డాయ్ కలకలం అందరికీ తెలిసిందే. ఈ విచారణలో భాగంగా... చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశాల మేరకు, ఈరోజు, మున్సిపల్ ఆఫీసు నీలం సంజీవరెడ్డి కౌన్సిల్ హాల్ నందు, మెప్మా పీడీ రాధమ్మ మరియు పలమనేర్ సీఐ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో బాధితుల నుండి అర్జీలు స్వీకరించడం జరిగింది.

ఈ క్రమంలో ఈశ్వర్ రెడ్డి అనే వ్యక్తి ఈ యాప్ ద్వారా కోటి రూపాయలు పోగొట్టుకున్నట్టు కంప్లైంట్ ఇచ్చారు.

వివరాలు... ఈశ్వర్ రెడ్డి అనే వ్యక్తి పలమనేరులోనే పుట్టి పెరిగి చదువుకున్నారు. ఉద్యోగరీత్యా బెంగళూరులో సాఫ్ట్వేర్ జాబ్ చేస్తున్నారు. పలమనేరులో ఈ యాప్ ప్రధాన సూత్రధారి రాజేష్ ఇంటి పక్కనే తన నివాసమని, అతనిని నమ్మి నేను నా స్నేహితులు కోటి రూపాయలు దాకా ఇన్వెస్ట్ చేశామని, పది నుండి 12 లక్షల రూపాయలు మాకు అందరికీ రిటర్న్ వచ్చిందని, ఆ తర్వాత యాప్ మూసి వేశారని ఈ సందర్భంగా ఆయన తన ఆవేదన వ్యక్తం చేశారు. తనను నమ్మి అమౌంట్ వేసిన నా స్నేహితులందరికీ కొంత కొంత అమౌంట్ ఇప్పుడే ఇచ్చేసి వచ్చానని, ఈ విధంగా ఈరోజు అర్జీలు తీసుకుంటున్నారని తెలిసి, కంప్లైంట్ ఇవ్వడానికి వచ్చానని, ఈ సందర్భంగా శంకర్ రెడ్డి తెలియజేశారు.

## మాసుం బాబా ఉర్సు ఉత్సవాలలో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు



- కొల్లాపూర్ నియోజక వర్గ బీఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు



**సీకే న్యూస్ ప్రతినిధి పెంట్లవెల్లి:** పెంట్లవెల్లి మండల పరిధిలోని జటప్రోలు గ్రామంలో హజ్రత్ మాసుం షా బాబా దర్గా 39 వ, ఉర్సు ఉత్సవాల సందర్భంగా గ్రామ బీఆర్ఎస్ మాజీ సర్పంచ్ ఎస్కే ఖాజా ఆధ్వర్యంలో దర్గాను దర్శించుకున్న కొల్లాపూర్, నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు .అనంతరం వారు నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులతో కూడిన సమస్యలు కలగకుండా రైతులకు సకాలంలో వర్షాలు కురిసి వారి జీవితాల్లో వెలుగు నింపాలని ప్రార్థించారు అనంతరం వారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే స్థానిక శాసనసభ్యుని తో చర్చించి దర్గా అభివృద్ధి కొరకు కృషి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి కాటం జమ్ములయ్య మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి , పెంట్లవెల్లి మాజీ జడ్పిటిసి చిట్టెమ్మ సురేందర్ గౌడ్, మాజీ ఎంపీపీ ఉమామహేశ్వరి రాజేష్, కట్ట శ్రీనివాస్ ముదిరాజ్, పెంట్లవెల్లి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పోతుల వెంకటేశ్వర్లు , మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రఫీయోద్దీన్ ,రవి గౌడ్, బీఆర్ఎస్వి విద్యార్థి సంఘం నాయకుడు డి శేఖర్ , గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఐఆర్ఎస్ జీవన్ లాల్ పుట్టినరోజు వేడుకలు

- రక్తదానం చేసిన అభిమానులు
- మనసున్న మహారాజు జీవన్ లాల్
- ఆజ్మీరా వీరన్న



**సీకే న్యూస్ ప్రతినిధి :** తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రల ఇన్కమ్ టాక్స్ కమిషనర్, వైరా మాజీ ఎమ్మెల్యే శ్రీ లావుడియా రాములు నాయక్ గారి తనయుడు శ్రీ లావుడియా జీవన్ లాల్ మంచి మనసున్న మహారాజని జీవన్ లాల్ యువ సేన నాయకులు అజ్మీరా వీరన్న అన్నారు.కారేపల్లి మండల కేంద్రంలోని జీవన్ లాల్ పుట్టినరోజు వేడుకలు సోమవారం వారి అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. తమ నాయకుడు లిశ్రీ లావుడియా జీవన్ లాల్ గారి మార్గంలో ప్రజాసేవే పరమావధిగా, సమాజ శ్రేయస్సు కోసం, తమ నాయకుడి మాటలో తలసేమియా వ్యాధి బాధితులు, అవసరంలో రక్తం దొరకక చాలా మంది ఇబ్బంది పడుతున్నా విషయాన్నీ దృష్టిలో పెట్టుకొని రక్తదానం చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో వారి అభిమానులు అజ్మీర వీరన్న, మూడ్ మోహన్, బత్తుల శ్రీనివాస్, వాంకుడొత్ నరేష్, భూక్య రాంకిషోర్ నాయక్, గుగులోత్ హారు, బాణోత్ మంగిలాల్ నాయక్, భూక్య రాంకి, వాంకుడొత్ కరణ్ సింగ్, బాణోత్ హనుమ, పప్పుల నిర్మల, భూక్య చాందని, అంగోత్ మాతృ, బాణోత్ చక్రం, సింగర్ నాగేంద్ర బాబు, వాంకుడొత్ విజయ్, ధరవత్ హిరలాల్, అంగోత్ కుమార్, జగన్, తక్కెళ్లపల్లి శ్రీను పాల్గొన్నారు.

## తెలంగాణ ఇన్కమ్ టాక్స్ కమిషనర్ పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు నోట్ బుక్కులు పంపిణీ చేసిన తరుణ్ నాయక్...



**సీకే న్యూస్ ప్రతినిధి :** కేసముద్రం మండల కేంద్రంలోని ఎస్టీ కాలనీ సబ్ స్టేషన్ తండాలో విద్యార్థులకు బుక్కులు, పలకలు పంపిణీ చేసిన ఇన్కమ్ టాక్స్ కమిషనర్ లావుడియా జీవన్ లాల్ గారి అభిమాని అంతర్జాతీయ స్థాయి క్రీడాకారుడు వాంకుడోత్ తరుణ్ నాయక్ ..
ఈ సందర్భంగా తరుణ్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ ఇన్కమ్ టాక్స్ కమిషనర్ జీవన్ లాల్ గారి పుట్టిన రోజు సందర్భంగా విద్యార్థులకు బుక్కులు, పలకలు , పెన్నులు , పెన్సిల్ అందజేయడం విద్యార్థుల మధ్యన కమిషనర్ గారి పుట్టినరోజు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. అదేవిధంగా ఇన్కమ్ టాక్స్ కమిషనర్ గారికి ఫోన్ ద్వారా విద్యార్థులు అందరూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు...

## నారి శక్తి అవార్డు గ్రహీత, జర్నలిస్ట్ చంద్రకళా రెడ్డికి సన్మాన సభను విజయవంతం చేయండి



- టీ జే యూ మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు

**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :** ఆత్మకూరు మండల కేంద్రంలోని టీ జే యూ కార్యాలయంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ స్వచ్ఛంద సేవకురాలు, శశిధర్ రెడ్డి ఫౌండేషన్ చైర్మన్, జర్నలిస్టు,తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ జిల్లా మహిళ విభాగం ప్రధాన కార్యదర్శి,కంది. చంద్రకళ వెంకట్ రాంరెడ్డి అందించిన సేవలను గుర్తించి
జి సి ఎస్ వల్లూరి ఫౌండేషన్, ప్రగతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నారి శక్తి పురస్కారం 2024 అవార్డు ను హైదరాబాద్ లో ప్రధానం చేశారు.

జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ షానూర్ బాబా ఆధ్వర్యంలో
జులై 31 తారీఖున, వేదిక :ఎస్వి కాన్ఫరెన్స్ హాల్ భువనగిరిలో ఉదయం 11గం సన్మాన సభను ఏర్పాటు చేస్తున్నట్లు ఆ సన్మాన సభకు జర్నలిస్టులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీ జే యూ మండల గౌరవ అధ్యక్షులు నోముల రవీందర్ రెడ్డి , టీ జే యూ మండల గౌరవ సలహా దారులు గుర్రాల నాగరాజు , టీ జే యూ మండల ఉపాధ్యక్షులు షేక్ అజీజ్ , టీ జే యూ మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మల్లేష్ , టీ జే యూ మండల అధికార ప్రతినిధి పొన్నగాని సతీష్ గౌడ్ , టీ జే యూ మండల కోశాధికారి కట్టెకోల రమేష్ , టీ జే యూ మండల సహాయ కార్యదర్శి పానుగంటి బాల గంగాధర్ , టీ జే యూ మహిళా విభాగం మండల కన్వీనర్ దంతూరి సుమలత గౌడ్ , టీ జే యూ మండల కార్యవర్గ సభ్యులు గుర్రం సురేష్ , నోముల మల్లేష్ గౌడ్ , మాతంగి శివ తదితరులు పాల్గొన్నారు .

## సీఎం సహాయనిధి చెక్కు అందజేత.



**సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు 29.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ఈ రోజు పహిల్వాన్ పూర్ గ్రామంలో వలిగొండ మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తి రెడ్డి చేతుల మీదగా బొడ్డుపల్లి సాయి రామ్ కి సీఎం సహాయ నిధి నుండి 30 వేల రూపాయల చెక్కు ను అందచేయడం జరిగినది.

ఇట్టి కార్యక్రమం లో మాజీ ఎంపీటీసీ వనగంటి రమేష్ అదే విధంగా జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు వనగంటి జాంగిర్ మండల నాయకులు ఐటిపాముల రవీందర్ పాల్గొనడం జరిగినది...

## పోలపెల్లి నరసయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత.

- కీర్తిశేషులు పైల్ల సత్యనారాయణ రెడ్డి రమణమ్మ జ్ఞాపకార్థం.
- వారి కుమారులు పైల్ల వెంకటరెడ్డి సౌజన్యంతో.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూలై 29.** సుంకిశాల గ్రామంలో అనారోగ్యంతో మరణించిన పోలేపల్లి నర్సయ్య కుటుంబ సభ్యులకు తన తల్లిదండ్రులు కీ శే%శ్రీశ్రీ% పైళ్ళ సత్యనారాయణ రెడ్డి-రమణమ్మ గార్ల జ్ఞాపకార్థం వారి కుమారుడు కోడలు శ్రీ పైళ్ళ వెంకట్ రెడ్డి-శాలిని దంపతులు 10,000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పైళ్ళ రాజ వర్ధన్ రెడ్డి, జిల్లా నాయకులు చెరకు శివయ్య, మండల నాయకులు ఈ తాప రాములు .పాల సంఘం చైర్మన్ తుమ్మల సత్యనారాయణరెడ్డి,వరకాంతం రాజేందర్ రెడ్డి, మాజీసర్పంచ్ పోలేపల్లి స్వామి,పగిడిమర్రి దాశరథ,మంచోజు పరిపూర్ణ చారి,ఇంజమూరి రమేష్,%వీణ% జహంగీర్,పోలేపల్లి నర్సింహా,ఈతాప మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులు అందజేత.

మాజీ ఎంపీటీసీ గూడూరు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో.




**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూలై 29.** భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సౌజన్యంతో ఏదుళ్ళగూడెం గ్రామపంచాయతీ వద్ద లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఏదుళ్ళగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు గూడూరు వెంకటరెడ్డి అందజేయడం జరిగింది. ఈ పంపిణీ కార్యక్రమంలో గూడూరు యాద్ రెడ్డి, ఏనుగు మధు, బోడ పట్ల జాన్ రెడ్డి, ఏనుగు బాల్ రెడ్డి, బుర్ర రవి, జూకంటి వెంకటేశం, ఏనుగు దయాకర్ రెడ్డి, కాసుల బాలయ్య, బుర్ర శివకుమార్ గునిగంటి హరి గౌడ్, గునిగంటి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

1. ఏనుగు ప్రదీప్ రెడ్డి, రూ.,20000
2. గుమ్మడి అండాలు, రూ.,21000
3. గూడూరు పాండు రెడ్డి, రూ.,22500
4. సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రూ.,60000
5. గుమ్మడి యాదిరెడ్డి, రూ.,21000
6. నోముల అనిల్ రెడ్డి, రూ.,15500

చైతన్యపురి

7. ఏడబోయిన నిరంజన్, రూ.,60000

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం .



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూలై. 29.**:మండల పరిధిలోని నర్సాపురం ప్రాధమికొన్నత పాఠశాలలో 1996-1997వ సంవత్సరంలో ఐదవ తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు.అనంతరం తమకు విద్య నేర్పిన గురువులను ఆహ్వానించి శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కట్ట రమేష్,డి మల్లేష్,వేణు,కావటి నర్సయ్య విద్యార్థులు రాచమల్ల రవీందర్,ఏనుగుల నరేష్,కావటి అంజయ్య,కల్లూరి ఆంజనేయులు,అర్జున్,వేల్పుల దేవేందర్,ఏనుగుల ఉప్పలయ్య,మద్ది వెంకటేష్,గుండు సత్యనారాయణ,భాషబోయిన సుజాత,వేల్పుల అనిత,కూరేళ్ల ధనమ్మ,నార్కట్ పల్లి సైదమ్మ,మంటిపెల్లి సుజాత,దోమకొండ నరహరి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గిరిజన ఉన్నతాధికారుల జన్మదిన కార్యక్రమాలు

**సీ కే న్యూస్ :** సింగరేణి %జడవీణ% బలరాం నాయక్ %×=వా% మరియు ఇన్కమ్ టాక్స్ కమిషనర్ జీవన్ లాల్ %×=వా% జన్మదినం సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోని ధన్బాద్ లక్ష్మీదేవి పల్లి ప్రశాంతి నగర్ కాలనీ పినపాక టేకులపల్లి అశ్వరావుపేట బూర్గంపాడు ఖాళీ ప్రదేశాలలో పెద్ద ఎత్తున మొక్కలు నాటి గిరిజన ఉన్నత అధికారులకు సెల్ ఫోన్ ద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఏజెన్సీ పరిరక్షణ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు లాల్ సింగ్ నాయక్ పాల్గొని మారుమూల గిరిజన తండాలలో పుట్టి ఎంతో కష్టపడి ఈరోజు రాష్ట్రంలోనే అత్యంత కీలకమైన బాధ్యతలు నిర్వహించడం ఎందరికో గర్వకారణం అని ప్రకృతి ప్రేమికుడు బలరాం నాయక్ గారు లక్షల మొక్కలు నాటి జాతీయ స్థాయిలో అవార్డులు పొంది %తీవవ% మ్యాన్ ఆఫ్ తెలంగాణ అవార్డు పొందడం ఎందరికో ఆదర్శమని సింగరేణి సంస్థ దేశంలోనే అగ్రస్థానంలో ఎన్నో విజయాలు అందుకోవడంలో కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో నిరంతరం సమిస్తూ ఎప్పటికప్పుడు కొత్త కొత్త ఆలోచనతో సరికొత్త నిర్ణయాలతో ముందుకు సాగడంలో బలరాం గారి కృషి ఎంతో ఉందని అదేవిధంగా రాష్ట్ర ఇన్కమ్ టాక్స్ కమిషనర్ గా ఉంటూనే జీవన్ లాల్ గారు తనకు ఉన్నటువంటి కొద్దిపాటి సమయాన్ని గిరిజనుల అభ్యున్నతి కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్నారని కొనియాడారు ఇటువంటి ఆదర్శవంతుల జన్మదిన



సందర్భంగా సుమారు 1000 మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం ఎందరికో ఆదర్శమని తెలిపారు

ఈ కార్యక్రమంలో ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ పెనుబల్లి %వీుజ% భూక్య రుక్మిణి గరీబ్ పేట %వీుజ% భద్రం పిచ్చేటి శ్రీకాంత్( బాచి ) బోధసు కనకరాజు ధన్బాద్ మాజీ సర్పంచ్ రాందాస్ నాయక్ టూ ఇంక్లైన్ మాజీ సర్పంచ్ నగేష్ ప్రశాంతి నగర్ మాజీ సర్పంచ్ హలవత్ రుక్మిణి రంజిత్ నాయక్ ఏజెన్సీ పర్యవేక్షణ కమిటీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు మాలోత్ అశోక్ బాబు నాయక్ జిల్లా బాధ్యులు అరుణ్ మురళి శ్రీనివాసు కిరణ్ వీరేందర్ ప్రతాప్ శివ కిరణ్ తదితరులు పాల్గొన్నారు

## పుట్టిన రోజు సందర్భంగా సింగరేణి భవన్ లో మొక్కను నాటిన సీఎండీ ఎన్.బలరామ్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జులై 29,** పర్యావరణ పరిరక్షణ లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో అందరూ ఉత్సాహంగా పాలుపంచుకోవాలని సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ పిలుపునిచ్చారు. సోమవారం తన పుట్టిన రోజును పురస్కరించుకొని సింగరేణి భవన్ లో ఆయన మొక్కను నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఉద్యోగులు కూడా తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించడాన్ని యజ్ఞంగా స్వీకరించాలని కోరారు.

## విజిబుల్ పోలీసింగ్ కు అధిక ప్రాధాన్యత ఇస్తున్న రాచకొండ వలిగొండ పోలీస్.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూలై 29.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని

మహిళా పోలీస్ లతో పెట్రోలింగ్ నిర్వహిస్తూ మరియు విసిబుల్ పోలీసింగ్ లో భాగంగా ఈరోజు వలిగొండ మండల పరిధిలో విజిబుల్ పోలీసింగ్ నిర్వహించి డయల్ 100 యొక్క ప్రాముఖ్యత ను ప్రజలకు అవగాహన కలిగించటం జరిగింది.

%వా×% వలిగొండ

## నీడ్స్ ఎన్ జి ఓ కానుగంటి శ్రీశైలం కు రవీంద్ర నాథ్ ఠాగూర్ సేవా పురస్కారం

**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :** నీడ్స్ (మంచి పరిసరాల విద్య అభివృద్ధి సంస్థ) ఎన్జీవో ఫౌండర్ కానుగంటి శ్రీశైలం కు రవీంద్ర నాథ్ సేవ పురస్కారం దక్కింది.

నీడ్స్ %చీ+వా% ద్వారా,బాల కార్మికుల నిర్మూలన పై బాలల హక్కుల పై అవగాహణ, రైతుల సమస్యలపై రైతు చట్టాల పై అవగాహనా, యువజన హక్కుల పై అవగాహనా, మహిళా హక్కుల పై అవగాహన కార్యక్రమాలు,సేవాకార్యక్రమాలు చేపడుతున్నందుకు గాను %+జూ% వల్లూరి ఫౌండేషన్,శ్రీ ప్రగతి ఫౌండేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఇటీవల హైదరాబాద్ లోని హెూటల్ సుప్రభాత్ లో నిర్వహించిన కార్యక్రమం జబర్దస్త్ నటుడు అప్పారావ్, సీని నటుడు పృథ్వి రాజ్, హీరోయిన్ వాన్య ఆగర్వాల్, పోలీస్ అధికారి సీతయ్య ల చేతుల మీదుగా అవార్డు అందజేసీ సన్మానించడం



జరిగింది. మరింత విస్తృత కార్యక్రమాలు చెపాడుతామని శ్రీశైలం అన్నారు.

## రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన గౌడకంఠం జాతీయ మాసపత్రిక ఎడిటర్ నోముల సిద్ధు గౌడ్

**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :** ఆత్మకూరు మండల పరిధిలోని పల్లెర్ల గ్రామానికి చెందిన గౌడ కంఠమ్ జాతీయ మాసపత్రిక ఎడిటర్ నోముల సిద్దూ గౌడ్ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు . ఈ సందర్భంగా నోముల సిద్దూ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న వర్కింగ్ జర్నలిస్టుల అందరికి అక్రిడేషన్ కార్డులు , ఇండ్ల స్థలాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు . ముఖ్యంగా మా యాదాద్రి జిల్లాలో గత ప్రభుత్వం ఇండ్ల స్థలాల పట్టాలు కొందరికే ఇచ్చారని అవి



కూడా పెండింగ్ లో ఉన్నాయని గుర్తు చేశారు . కొత్తగా మీ ఆధ్వర్యంలో ప్రతి ఒక్క వర్కింగ్ జర్నలిస్ట్ కి అక్రిడేషన్ తో సంబంధం లేకుండా ప్రభుత్వ పరంగా వచ్చే అన్ని సౌకర్యాలు జర్నలిస్టులకి అందించాలని కోరారు .

## యాదాద్రి భువనగిరి:- జిల్లా ఆత్మకూరు (యం) మండల కేంద్రములో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులుఏ కే హెచ్ ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి గారి జన్మదినం సందర్భంగా



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్** మండల పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్వి మండల అధ్యక్షులు చుంచు నాగరాజు ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేశారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి మండల సెక్రెటరీ జనరల్ గజ్జెల్లి మహేష్, ఆలేరు నియోజకవర్గం బీఆర్ఎస్వి ప్రధాన కార్యదర్శులు నాతి మల్లికార్జున్ గౌడ్,గట్టు విశాల్, ఆలేరు నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి పంజాల రాజు గౌడ్,శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం కమిటీ డైరెక్టర్ కదిరె నవిన్,మల్ల క్రాంతి,బండ క్రిష్ణ యాదవ్,బొంత విఘ్నేష్,జెట్ట మహేష్, చుంచు నరేందర్,మహ్మద్ షరీఫ్,శిగ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు రక్షణ ఎక్కడ?

- బేటి బచావో బడ్జెట్ కాదు, కూటమి బచావో బడ్జెట్
- ఐద్వా జాతీయ నాయకులు టీ.జ్యోతి

%ఎని అవఓం% స్థానిక కోతి రాంపూర్ లోని ముకుంద లాల్ మిశ్రా భవన్ లో 4 రోజులపాటు జరుగుతున్న అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు నేటితో ముగిశాయి.

ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా)జాతీయ నాయకులు టీ. జ్యోతి మాట్లాడుతూ పార్లమెంటులో 2024-2025 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ ప్రవేశపెట్టిన నిర్మల సీతారామన్ మహిళల్ని విస్మరించారని అన్నారు.

బేటి బచావో అని గొప్పలు చెప్తున్న నరేంద్ర మోడీ కేవలం తన ఎన్డీఏ కూటమి (కుర్చీ) బచావో అనే విధంగా తన అనువాయులకు బడ్జెట్లో నిధులు కేటాయించుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

మహిళల అభ్యున్నతికి, ఉద్యోగ కల్పనకు, కుటీర పరిశ్రమలకు నిధులు కేటాయించకపోవడం మహిళల్ని అవమానించడమేనని అన్నారు.

దేశంలో, రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోతుందని రోజురోజుకు మహిళలపై వేధింపులు అఘైత్యాలు ఎక్కువ అవుతున్నాయని అరికట్టవలసిన ప్రభుత్వ యంత్రాంగం దున్నపోతు మీద వాన కురిసిన విధంగా వ్యవహరిస్తుందని అన్నారు.

దేశంలో బిజెపి పాలిత రాష్ట్రాలలో మహిళలపై వేధింపులు అధికంగా ఉన్నాయని ఒకపక్క బేటి బచావో అని చెబుతున్న నరేంద్ర మోడీ మణిపూర్ ఘటనలో మహిళలను వివస్త్రాలు చేసి ఊరేగింపు ఎందుకు నోరు మెతపలేదని ప్రశ్నించారు.

దేశానికి బంగారు పతకాలు అందించిన మహిళా రెజ్లర్లపై బిజెపి ఎంపీ బ్రిజ్జిభూషణ్ సింగ్ లైంగికంగా వేధిస్తే ఎందుకు చర్యలు తీసుకోలేదని అన్నారు.

హత్రాస్, కథువా,ఉన్నావ్ లాంటి ఘటనల్లో బిజెపి నాయకులే దుండగులకు కొమ్ము కాసే విధంగా వ్యవహరించడం సిగ్గుచేటు అన్నారు.

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు మహిళలకు ఇచ్చిన గృహలక్ష్మి



పథకం 6 గ్యారెంటీలు అమలు చేయాలని అన్నారు. మహిళలకు నెలకు ?2,500 ఇస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ 8 నెలలు కావస్తున్న ఇచ్చిన ఆమె అమలు చేయడం లేదని అన్నారు.

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి మహిళ గ్రూపులలో 20 లక్షలు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని. కొత్తగా అర్హత ఉన్న వారికి రేషన్ కార్డులు, పెన్షన్ మంజూరు చేయాలని అన్నారు.

గత ప్రభుత్వాలయంలో కొన్ని డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించిన అర్హులైన వారికి కేటాయించలేదని అన్నారు.

కొద్ది మందికి కేటాయించినచోట రోడ్లు కరెంటు మురికి కాలువల సౌకర్యం లేదని వెంటనే అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇంటి నిర్మాణానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు మంజూరు చేయాలని ఇవ్వాలని డిమాండ్ చేశారు. నాలుగు రోజులు కరీంనగర్ జిల్లాలో జరిగిన ఐద్వా రాష్ట్రస్థాయి రాజకీయ శిక్షణ తరగతుల్లో మహిళలని చైతన్యపరిచి రానున్న రోజుల్లో మహిళా ఉద్యమాన్ని పటిష్టం చేస్తామని అన్నారు.

ఐద్వ రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేసిన ప్రతినిధులకు, ప్రజానీకానికి, మీడియాకు ధన్యవాదాలు తెలిపారు.

ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్.అరుణ జ్యోతి, ఉపాధ్యక్షులు కే.ఎన్ ఆశాలత, మాచర్ల భారతి, సహాయ కార్యదర్శి పాలడుగు ప్రభావతి,ఎన్.రత్నమాల,కే. గీతారాణి, మద్దెల వినోద నాగలక్ష్మి బి అనురాధ శశికళ అహల్య కరీంనగర్ జిల్లా కార్యదర్శి కోనేటి నాగమణి ఉపాధ్యక్షులు ద్యావా అన్నపూర్ణ,రోజా రాణి, దేవేంద్ర, రజిత తదితరులు పాల్గొన్నారు

## చెప్పులు కుట్టే కార్మికులను ఆదుకోవాలి: ఏఐటీయూసీ



**సి కె న్యూస్** వనపర్తిలో ఏళ్లుగా రోడ్ల పక్కన చెప్పులు కుట్టే వృత్తి(చర్మకార)పై జీవిస్తున్న కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని ఏఐటియూసీ సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ కోరారు. వనపర్తి సిపిఐ ఆఫీసులో స్నేహ ఫుట్పాత్ వర్కర్స్ సెంటర్ లో చెప్పులు కుట్టే కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. వనపర్తి పట్టణం రాజీవ్ చౌక్, మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్, గాంధీ చౌక్, కొత్త బస్టాండ్ తదితర ప్రాంతాల్లో రోడ్ల పక్కన ఎండవానకు కష్టాలు పడుతూ చెప్పులు కుడుతూ జీవిస్తున్నారన్నారు. ఒక్కొక్కరి రోజు ఆదాయం రూ. వంద కూడా మించటం లేదన్నారు. చాలీచాలని ఆదాయంతో దుర్భర జీవితం గడుపుతున్నారని ఆదుకోవలసిన అవసరం ఉందన్నారు. పనిముట్లు, ముడి సరుకు ( చర్మం, లెదర్ ) బ్యాంకుల నుంచి రుణం, నీడ కోసం షెడ్లు ఇవ్వాలన్నారు. చెప్పులు కుట్టే పని వల్ల త్వరగా రోగాల బారిన పడుతున్నారని, ప్రత్యేక వైద్య వసతి కల్పించాలన్నారు. ఎక్కువమందికి ఉండడానికి ఇండ్లు లేవని వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలన్నారు. చాలామందికి ఆసరా పింఛన్లు కూడా లేవన్నారు. ప్రతి ఒక్కరికి నెలకు రూ. 6వేల పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. వివిధ రకాల చెప్పుల కంపెనీలు మార్కెట్లోకి రావడంతో వారి వృత్తి పూర్తిగా దెబ్బతిన్నదని ఆదుకోవటం ప్రభుత్వ బాధ్యత అన్నారు. సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, నాయకులు కురుమయ్య, శాంతన్న, నజీర్, వెంకటేశ్వర్లు, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన గుండె గాని ఐలయ్య గౌడ్



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :** శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించిన గుండెగాని అయిలయ్య గౌడ్ శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ ఆత్మకూర్ యం.

# ధర్మదీక్ష విజయవంతం కోసం పోస్టర్ ఆవిష్కరణ

**సికే న్యూస్ దామరచర్ల జూలై 29 :** మాదిగ సంఘాల ఆధ్వర్యంలో పార్లమెంటులో వెంటనే ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని మాదిగ మహాకూటమి ఆధ్వర్యంలో తలపెట్టిన కార్యక్రమం విజయవంతం కోసం పోకల కిరణ్ కుమార్ మాదిగ సమక్షాన ఢిల్లీ జంతర్ మంతర్ ధర్నా చౌక్ వద్ద ధర్మదీక్ష కార్యక్రమం విజయవంతం చేయాలని సోమవారం చలో ఢిల్లీ ధర్మదీక్ష నిరసన కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలేపల్లి ఉదయ్ కుమార్, పోకల రవికుమార్,ఊర రామకృష్ణ,(ఆర్కె)గూడపూరి శ్రీనివాస్,మంద శ్రీనివాస్,దైద రవికుమార్,మంద సైదులు, అక్కినపల్లి సైదులు,కొత్తపల్లి సైదులు,ఇరుగు మధు,శేఖర్ బొంగరాల సంజీవ్,బొంగరాల వెంకటయ్య,వరదబాక కిరణ్ చిర్ర మల్లయ్య,మాసర రాము కడియం,బాబు,కోట శోభన్ శేఖర్,సన్నీ తదితరులు పాల్గొన్నారు.



## మన దేశభద్రత కోసం పోరాడే వారిని సన్మానించడం మన భాధ్యత





**కలిదిండి, సికె న్యూస్ ప్రతినిధి** మన దేశం కోసం శ్రమించే వారిని సన్మానించడం మన బాధ్యత అని కలిదిండి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరస్పాండెంట్ సానా వెంకట రామారావు, ఛైర్మన్ సానా మీనా సరస్వతి అన్నారు.
ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కలిదిండి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ఆధ్వర్యంలో సోమవారం కార్గిల్ యుద్ధం లో పాల్గొన్న వీర జవాన్ జంగం డేవిడ్ రాజు ను ఘనంగాసత్కరించారు. కలిదిండి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ సానా వెంకటరామారావు, ఛైర్మన్ సానా మీనా సరస్వతి. అనంతరం ఛైర్మన్ మీనా సరస్వతి మాట్లాడుతూ మనం ఎండ వేడిమి తట్టుకోలేక వడ దెబ్బ తగిలి హాస్పిటల్ పాలవుతుంటాం. అలాగే చలి ఎక్కువగా ఉన్నా స్వెట్టర్ వేసుకుని తగు జాగ్రత్తలు తీసుకుంటాం. అటువంటిది మరి మన కోసం మన దేశ భద్రత కోసం, మండుటెండల్లో ఎండనుసైతంలెక్కచేయకుండా, అలాగే మంచు ప్రాంతంలో ఐస్ ను ఒంటి మీద కప్పుకొని సరిహద్దుల్లో పోరాడుతున్న జవాన్లకు కృతజ్ఞతలు తెలియజేయడం, వారిని సన్మానించడం మన కనీస బాధ్యత అని అన్నారు. వీర జవాన్ డేవిడ్ రాజు మాట్లాడుతూ దాదాపు మూడు నెలలకు పైగా సాగిన కార్గిల్ యుద్ధం లో మాకు ఆకలి దప్పిక అనేవి లేకుండా పోరాడమని, ఇప్పుడు యువత ఆర్మీకి వెళ్ళడానికి అందరూ వెనుకడుగు వేస్తున్నారు, దేశ భద్రత కోసం ఆర్మీకి వెళ్ళడం మన బాధ్యతగా భావించండి తెలిపారు. అనంతరం టిడిపి నాయకులు జక్కుల విజయ్ కుమార్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ స్వర్గీయ లోకుల గాంధీ ఆశయ సాధన కృషి

- అభాగ్యుల పాలిట ఆపద్బాంధవుడు చందక గౌరీ నాయుడు



**గొలుగొండ,సికె న్యూస్ ప్రతినిధి** స్వర్గీయ లోకుల గాంధీ కలలకన్న స్వరాజ్యం కోసం ఆయన ఆశయ సాధన కోసం ది తోడు లోకుల గాంధీ ట్రస్ట్ వైస్ ఛైర్మన్ మరియు గొలుగొండ మండల భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడి చందక గౌడ్ నాయుడుగా కృషి చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. అనేక సంవత్సరాలుగా వ్యాధులతో బాధపడుతూ ఆపరేషన్ చేయించుకునే ఆర్థిక స్తోమత లేక ఉన్న నిరుపేదలు అయిన కొయ్యూరు మండలం రత్నంపేట గ్రామానికి చెందిన దూరి భవాని, మోకాలు నొప్పులు నాతవరం మండలానికి చెందిన కూడా పార్వతి కడుపులో కాయలు గొలుగొండ మండలం చోద్యం గ్రామానికి చెందిన కన్నారా రత్నం, గొంతులో కాయలు ఉండడంతో వైకే ట్రైబల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎన్నారై హాస్పటల్లో ఉచితంగా ఆపరేషన్లు చేయించడం జరుగుతుందని ఆయన అన్నారు. వారందరిని ఆస్పత్రికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు ముఖ్యంగా స్వర్గీయ లోకుల గాంధీ ఆసయా సాధన మేరకే తామంతా ఆయన అడుగుజాడల్లో నడిచేందుకు ప్రయత్నిస్తున్నామని ఈ సందర్భంగా గౌరీ నాయుడు అన్నారు ఈ కార్యక్రమంలో అల్లూరు జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు అని రాజు. బిజెపి పార్టీ ఉపాధ్యక్షుడు రీముల చంద్ర రావు తదితరులు పాల్గొన్నారు

## జూనియర్ కళాశాలలో విద్యార్థులకు పుస్తకాలు పంపిణి చేసిన ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ



**అనకాపల్లి సికె న్యూస్ ప్రతినిధి** సోమవారం దేవరాపల్లి మండలం జూనియర్ కాలేజి లో విద్యార్థి, విద్యార్థినులకు పుస్తకాలు పంపిణీ చేసారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని చెడు అలవాటులుకు దూరంగా ఉండాలని అటు తల్లితండ్రులుకు ఇటు ఉపాధ్యాయులుకు కాలేజీకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలని విద్యార్థులను కోరారు కార్యక్రమంలో అనకాపల్లి ఎంపీ సిఎం రమేష్ సోదరుడు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సీఎం సురేష్ నాయుడు మరియు ఎక్స్ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు మరియు మండల అధికారులునాయకులు, కాలేజి టీచర్లు పాల్గొన్నారు.

# కస్తూరిబా గాంధీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం :**సోమవారం అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ రఘునాధపాలెం, కామేపల్లి, సింగరేణి మండలాల్లో పర్యటించి కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యాలయ ఆవరణ, లోపల పరిశీలించిన అదనపు కలెక్టర్, విద్యార్థినులకు కల్పిస్తున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యాలయంలో తరగతుల నిర్వహణ, పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్ అందించారా వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులకు అందిస్తున్న భోజన, కాస్మెటిక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అందిస్తున్న ఆహారం రుచిగా, శుభ్రంగా ఉంటుందా, కోడి గుడ్డు, పండ్లు వంటి పౌష్టికాహారం అందిస్తున్నారా వివరాలను అదనపు కలెక్టర్ పరిశీలించారు. కూరగాయల, ఇతర వంట సామాగ్రి నిల్వలపై అధికారులకు సూచనలు చేశారు. విద్యాలయాలలోని టాయిలెట్స్, హాస్టల్ ప్రాంగణం, వంట చేసే ప్రాంతాలను పరిశీలించారు. స్టోర్స్ లోని సరుకులను పరిశీలించారు. తాజా సరుకులను అందించాలని, హాస్టల్ లోపల, పరిసరాల పరిశుభ్రతను పాటించాలని అదనపు కలెక్టర్ అన్నారు.



అనంతరం సింగరేణి, ముదిగొండ, రఘునాధపాలెం, నేలకొండపల్లి తహసీల్దార్ల కార్యాలయాలను తనిఖీ చేసి ధరణి దరఖాస్తుల పెండింగ్, పరిష్కార సమస్యలపై ఆరా తీశారు. పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన తెలిపారు. రోజువారి లక్ష్యం పెట్టుకొని, దరఖాస్తుల పరిష్కారం త్వరితగతిన అయ్యేలా కార్యాచరణ చేయాలన్నారు.

# శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి : అదనపు కలెక్టర్, డిఆర్డీవో



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం :** శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఇంచార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, డిఆర్డీవో సన్యాసయ్య తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో భారత ప్రభుత్వ సెంట్రల్ సెక్రటేరియట్ సర్వీసెస్ అసిస్టెంట్ సెక్షన్ అధికారులకు ఫౌండేషన్ శిక్షణ కార్యక్రమంపై అదనపు కలెక్టర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ, మండల పరిషత్, పోలీస్ స్టేషన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉపాధి హామీ పనులు, మహిళా స్వయం సహాయక సంఘాల, రైతు సహకార సంఘాల, దారిద్ర్య రేఖకు దిగువ నున్న కుటుంబాల కార్యకలాపాలపై క్షేత్ర స్థాయిలో స్టడీ కోసం షెడ్యూల్ రూపొందించినట్లు ఆయన అన్నారు. అసిస్టెంట్ సెక్షన్ అధికారులు5 గురు చొప్పున 5 బృందాలుగా చేసి, గ్రామాలను ఎంపిక చేసి, అధ్యయన ప్రయోజనం కోసం బృందాలను గ్రామాలకు పంపడం జరుగుతుందని ఆయన తెలిపారు. గ్రామాల క్షేత్ర అధ్యయనాన్ని సద్వినియోగం చేసుకొని, ప్రజల స్థితిగతులను మెరుగుపరిచే చర్యలు అధికారులు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అన్నారు.
ఈ కార్యక్రమంలో జెడ్పి సిఇఓ ఎస్. వినోద్, ఎంసీఆర్హెచ్ఆర్డీ జిల్లా ట్రైనింగ్ నోడల్ అధికారి ఆనంద్ కుమార్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి


## ఎం.పీ పొరిక బలరాం నాయక్



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ), జూలై 29,**భద్రాచలం రామాలయ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని ఎంపీ బలరాం నాయక్ పార్లమెంట్లో ప్రస్తావించారు. అనేక ఏళ్ల చరిత్ర కలిగిన శ్రీ సీతారామచంద్ర స్వామి వారి రామాలయం అభివృద్ధి కి నోచుకోవడం లేదని చెప్పారు. అటు వరద ముంపు నుంచి భద్రాచలం కాపాడేందుకు తెలంగాణ నుంచి ఏపీలో విలీనమైన మండలాలను తిరిగి తెలంగాణలో కలపాలన్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతూ, భద్రాచలం నుండి దుమ్ముగూడెం వరకు 25 కి.మీ గోదావరి నది కి ఇరువైపులా కరకట్టలు నిర్మించుటకు ప్రత్యేక గ్రాంట్ విడుదల చేయాలని కోరారు. అయోధ్య రామయ్య కోరారు వేల కోట్లు ఖర్చు పెట్టారు. భద్రాద్రి రాముని కొరకు కొంత ఖర్చు చేయండి అని కోరారు.

# AP మోడల్ స్కూల్, మంచాలాలో ఘనంగా శిక్ష సప్తాహ్ వేడుకలు

**అనకాపల్లి సికె న్యూస్ ప్రతినిధి:**ఏపీ మోడల్ స్కూల్, మంచాలలో, తేది 22. నుండి 29. వరకు శిక్ష సప్తాహ్ను ఉత్సాహభరితంగా జరిపుకున్నారు.ఇది విద్యా మరియు సాంస్కృతిక కార్యక్రమాలతో నిండిన వారాంతపు కార్యక్రమం. భారత ప్రభుత్వం, %ఎ=ణ% మంత్రిత్వ శాఖ మార్గదర్శకత్వంలో నిర్వహించిన ఈ వేడుక, జాతీయ విద్యా విధానం (%చీజూ%) 2020 నాల్గవ వార్షికోత్సవాన్ని గుర్తించడానికి మరియు విద్యార్థులకు సమగ్ర విద్యా అనుభవాలను అందించడానికి నిర్వహించబడింది.
వారపు ఉత్సవాలు "టిచింగ్ లెర్నింగ్ మెటీరియల్స్ (%ుూవీ%) ప్రదర్శనతో ప్రారంభమయ్యాయి. ఇందులో విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు విద్యా ప్రక్రియను మెరుగుపరచడానికి రూపొందించిన నూతన విద్యా పరికరాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమం పాఠశాల విద్యా వాతావరణాన్ని మరింత ఆసక్తికరంగా మరియు అంతర్క్రియాత్మకంగా రూపొందించడంలో నిబద్ధతను హైలైట్ చేసింది.
రెండవ రోజు, ప్రాథమిక సాహిత్యం మరియు గణితంపై దృష్టి సారించారు. వర్క్షాప్లు మరియు ఇంటరాక్టివ్ సెషన్ల ద్వారా విద్యార్థులు వారి చదవడం, వ్రాయడం, మరియు గణన పరమైన నైపుణ్యాలను మెరుగుపరచడానికి ప్రోత్సహించబడ్డారు, ఇవి వారి మొత్తం విద్యా విజయానికి కీలకం.
మూడవ రోజు నిర్వహించిన క్రీడా దినోత్సవం విద్యార్థులలో ఉత్సాహాన్ని నింపింది. గ్రామీణ క్రీడలకు ప్రాముఖ్యానిస్తూ తమ నైపుణ్యాలను ప్రదర్శిస్తూ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ రోజు శారీరక విద్య మరియు బృందాత్మకతకు ప్రాముఖ్యతను ప్రతిబింబించింది.
నాలుగవ రోజు సాంస్కృతిక కార్యకలాపాల సమాహారంతో నిండినది, ఇవి భారతదేశ విభిన్న సాంస్కృతిక వారసత్వాన్ని స్తుతించాయి. విద్యార్థులు సాంప్రదాయ నృత్యాలు మరియు పాటలను ప్రదర్శించారు. ఈ రోజు విద్యార్థులలో సాంస్కృతిక వైవిధ్యాన్ని మరియు కళాత్మక వ్యక్తీకరణను పటిష్టం చేయడానికి ఉద్దేశించబడింది.
ఐదవ రోజు, నైపుణ్యం మరియు సైన్స్ మరియు టెక్నాలజీకి అంకితం చేయబడింది. పాఠశాల ప్రిన్సిపాల్ వెంకట లక్ష్మి గారు ఆగ్మెంటెడ్ రియాలిటీ (%ూ=%) ఉపయోగించి ప్రత్యేక సెషన్ ను నిర్వహించారు. ఈ సరికొత్త విధానం విద్యార్థులను ఆకట్టుకుంది, కొత్త టెక్నాలజీలపై వారి ఆసక్తిని పెంచింది మరియు వారి విద్యా అనుభవాన్ని మెరుగుపరిచింది. అదనంగా, %ుూ% (అటల్ టింకరింగ్ లాబ్) మరియు వోకేషనల్ లాబ్స్లో ప్రాజెక్టుల ప్రదర్శన విద్యార్థుల సృజనాత్మకత మరియు శాస్త్రీయ మరియు సాంకేతికతపై వారి నైపుణ్యాలను ప్రదర్శించింది.
ఆరవ రోజు పర్యావరణ పరిరక్షణకు అంకితం చేయబడింది, ఇందులో మొక్కల నాటడం మరియు క్లీన్ అండ్ గ్రీన్ డ్రైవ్ కార్యకలాపాలు నిర్వహించబడ్డాయి. పాఠశాల సిబ్బంది,విద్యార్థులు తల్లి తండ్రుల కమిటీ మరియు విద్యార్థుల తల్లులచే మొక్కలు నాటడం జరిగింది. పర్యావరణ పరిరక్షణ మరియు సుస్థిర ఆచరణల ప్రాముఖ్యతను తెలియజేయడం ఇలాంటి కార్యక్రమాలల ఉద్దేశ్యం.
వేడుకలు "తిధి భోజనంతో" ముగిశాయి, ఇందులో మధ్యాహ్న భోజనం (%వీణవీ%) కార్మికులు రోజు వారీ భోజనానికి అదనంగా విద్యార్థులకు పండ్లు అందించారు.




ఏపీ మోడల్ స్కూల్, మంచాల లో శిక్ష సప్తాహ్ విద్యార్థులకు %చీజూ% 2020 నిబంధనలకు అనుగుణంగా అనుభవాలను అందిస్తూ విజయం సాధించింది. ఈ కార్యక్రమం పాఠశాల యొక్క నిబద్ధతను పునరుద్ఘాటించింది, ఇది విద్యార్థుల విద్యా మరియు వ్యక్తిగత పెరుగుదలకు సహాయపడే సమగ్ర విద్యను అందిస్తుంది.

# బీహార్‌లో రైలు ప్రమాదం.. రెండుగా విడిపోయిన సంపర్క్‌క్రాంతి ఎక్స్‌ప్రెస్

బీహార్‌లో రైలు ప్రమాదం చోటు చేసుకుంది. సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్ రైలుకు భారీ ముప్పు తప్పింది. సమస్తిపూర్ వద్ద ఈ రైలు ఇంజిన్, రెండు బోగీల నుంచి ఇతర బోగీలు విడిపోయాయి. ఈ ఘటనలో ఎవరికీ గాయాలు కాలేదు. ఘటనపై నిపుణుల బృందం దర్యాప్తును ప్రారంభించింది. సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్ రైలు దర్భంగ నుంచి న్యూఢిల్లీకి వెళుతుండగా సమస్తిపూర్?లో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాద సమయంలో రైలు తక్కువ వేగంతో వెళ్తున్నట్లు అధికారులు చెప్పారు. వెంటనే అప్రమత్తమైన అధికారులు సుమారు గంట పాటు శ్రమించి విడిపోయిన బోగీలను ఇంజిన్‌కు కనెక్ట్ చేసినట్లు తూర్పు మధ్య రైల్వే చీఫ్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ చంద్ర తెలిపారు. ఈ ఘటనకు గల కారణాలను నిపుణుల బృందం పరిశీలిస్తున్నట్లు వెల్లడించారు.

కప్లింగ్ తెగిపోవడంతో సంపర్క్ క్రాంతి ఎక్స్ ప్రెస్ రైలు సోమవారం ( జులై 29) రెండుగా విడిపోయింది. అధికారుల అప్రమత్తతో భారీ ప్రమాదం తప్పినట్టు అయ్యింది. బీహార్‌లోని సమస్తిపూర్–ముజఫర్‌పూర్ రైల్వే సెక్షన్‌లోని పూసా స్టేషన్ సమీపంలో ఇంజిన్, కోచ్ లను కలిపే కప్లింగ్ విరిగిపోవడంతో రైలు రెండు బాగాలుగా విడిపోయింది. విషయాన్ని గమనించిన లోకో పైలట్ ఎమర్జెన్సీ బ్రేకులు వేసి రైలు ఇంజిన్ ను నిలిపివేశాడు. అకస్మాత్తుగా రైలు ఆగిపోవడంతో విషయం తెలుసుకున్న ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న సోన్‌పూర్ డివిజన్ అధికారులు దీని తర్వాత వచ్చే రైళ్లను తక్షణమే



నిలిపివేయడంతో పెద్ద ప్రమాదం తప్పింది ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరిగలేదని రైల్వే అధికారులు తెలిపారు. ఈ ఘటనపై సోన్‌పూర్ రైల్వే డివిజన్ కార్యాలయానికి సమాచారం అందించడంతో.. రైల్వే ఉన్నతాధికారులు ఘటనా స్థలానికి చేరుకుని రైలు కోచ్‌ను కనెక్ట్ చేశారు. అనంతరం రైలు ఢిల్లీకి బయలుదేరిందని రైల్వే ఉన్నతాధికారులు తెలిపారు.

## ఫ్లాట్ గా ముగిసిన స్టాక్ మార్కెట్ సూచీలు

**అమ్మకాల ఒత్తిళ్లతో ప్రభావితమైన సెన్సెక్స్, నిఫ్టీ**

**ఉదయం ట్రేడింగ్ లో జీవనకాల గరిష్ఠాలను తాకిన సూచీలు**

**లాభాల బాటలో పయనించిన ఆటోమొబైల్, ప్రభుత్వ రంగ బ్యాంకులు, ఇంధన షేర్లు**

**ఐటీ, ఆర్థిక సేవలు, ఎఫ్ఎంసీజీ షేర్లకు నష్టాలు**



అమ్మకాల ఒత్తిళ్ల తీవ్రతతో భారత స్టాక్ మార్కెట్ సూచీలు నేడు ఫ్లాట్ గా ముగిశాయి. ఈ ఉదయం సెన్సెక్స్, నిఫ్టీ జీవనకాల గరిష్ఠాలను అందుకున్నాయి. సెన్సెక్స్ 81,908, నిఫ్టీ 24,999 మార్కును తాకాయి. చివరికి సెన్సెక్స్ 23 పాయింట్ల లాభంతో 81,335 వద్ద స్థిరపడగా... నిఫ్టీ 1.25 పాయింట్ల స్వల్ప లాభంతో 24,836 వద్ద ముగిసింది. ఆటోమొబైల్, ప్రభుత్వ రంగ బ్యాంకులు, ఫార్మా, మెటల్, రియల్ ఎస్టేట్, ఇంధన రంగం, మౌలిక వసతుల రంగం షేర్లు లాభాలు అందుకున్నాయి. ఐటీ, ఆర్థిక సేవలు, ఎఫ్ఎంసీజీ షేర్లు నష్టాలు చవిచూశాయి. ఎల్ అండ్ టీ, బజాజ్ ఫిన్ సర్వ్, మహీంద్రా అండ్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్, ఎస్బీఐ, రిలయన్స్, ఇండస్ ఇండ్ బ్యాంక్, సన్ ఫార్మా, మారుతి సుజుకి, బజాజ్ ఫైనాన్స్ షేర్లు లాభాల బాటలో పయనించాయి. టైటాన్, భారతీ ఎయిర్ టెల్, ఐటీసీ, టెక్ మహీంద్రా, కోటక్ మహీంద్రా బ్యాంక్ షేర్లు నష్టాలు మూటగట్టుకున్నాయి.

## జూబ్లీహిల్స్‌లో మురుగు నీటి సమస్యపై హీరో రాజశేఖర్ ట్వీట్

**రోడ్డు నెంబర్ 70లో మురుగునీటి సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి**

**జీహెచ్ఎంసీకి ఫిర్యాదు చేసినప్పటికీ పరిష్కారం కాలేదన్న రాజశేఖర్**

**సమస్యను పరిష్కరించాలంటూ ట్వీట్**



హైదరాబాద్‌లోని జుబ్లీహిల్స్‌లోని రోడ్డు నెంబర్ 70లో మురుగు నీటి సమస్యను పరిష్కరించాలని సినీ నటుడు రాజశేఖర్ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. ఇక్కడి అశ్వినీ హైట్స్ నుంచి డ్రైనేజీ లీకేజీ సమస్య ఎప్పటి నుంచో వేధిస్తోందని పేర్కొన్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని తాము జీహెచ్ఎంసీకి ఎప్పుడో ఫిర్యాదు చేశామని, కానీ ఇప్పటి వరకు సమస్య పరిష్కారం కాలేదని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఈ సమస్యను పరిష్కరించాలని జీహెచ్ఎంసీ కమిషనర్, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, జీహెచ్ఎంసీ ఆన్‌లైన్‌లను ట్యాగ్ చేస్తూ ట్వీట్ చేశారు. సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఇందుకు సంబంధించిన ఫొటోను ట్వీట్ చేశారు.

## ట్యాక్స్ టెర్రరిజంతో వ్యవస్థ ఆగమైతోంది...



లోక్ సభ బడ్జెట్ సమావేశాల్లో ప్రసంగించిన రాహుల్ గాంధీ బీజేపీపై సంచలన వ్యాఖ్యలు చేశారు. దేశంలో అన్ని వర్గాలను బీజేపీ భయపెడుతోందని, కేంద్ర మంత్రులతో పాటు నేతలు కూడా భయపెడుతున్నారని అన్నారు. ట్యాక్స్ టెర్రరిజంతో వ్యవస్థ ఆగమైతుందని అన్నారు. బీజేపీలో ఒక్కరే ప్రధాని కళలు కంటారని, మిగతావాళ్ళు ప్రధాని కల కనటానికి కూడా భయపడతారని అన్నారు. కురుక్షేత్రంలో అభిమన్యుడిని బంధించి చంపారని, పద్మవ్యూహం కమలం ఆకారంలో ఉంటుందని అన్నారు. మహాభారతంలో పద్మవ్యూహన్ని ఆరుగురు కంట్రోల్ చేశారని, ఇప్పుడు కూడా పద్మవ్యూహాన్ని ఆరుగురు కంట్రోల్ చేస్తున్నారని అన్నారు. అంబానీ, అదానీ కోసమే ప్రభుత్వం ఉందని అన్నారు. ఒకవైపు పేపర్ లీక్ మరోవైపు నిరుద్యోగ చక్రబంధంలో దేశం ఉందని అన్నారు. ఇంటర్న్ షిప్ ల వల్ల యువతకు ఒరిగేదేమి లేదని, కాళ్ళు విరగ్గొట్టి మీద బ్లాంకెట్ వేసినట్లుందని అన్నారు. అగ్నివీర్ ల పెన్షన్ కు బడ్జెట్ లో ఒక్క రూపాయి కుడా కేటాయించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బడ్జెట్లో మధ్యతరగతిని విస్మరించారని, ఒక్క నిరుద్యోగికి కూడా ఉద్యోగం ఇవ్వలేని పరిస్థితి ఉందని అన్నారు. రైతులు కనీస మద్దతు ధర కావాలని అడుగుతున్నారని, బడ్జెట్లో కనీస మద్దతుధర ప్రస్తావన కూడా లేదని అగ్దరహం వ్యక్తం చేశారు. రాహుల్ ప్రసంగానికి బీజేపీ నేతలు అడ్డుతగలగా, స్పీకర్ ఓం బిర్లా పలు మార్లు అభ్యంతరం వ్యక్తం చేశారు. సభా మర్యాదలు పాటించాలని కోరారు.

# లెబనాన్‌లోని భారతీయులకు కేంద్రం అడ్వైజరీ జారీ

**ఇజ్రాయెల్–లెబనాన్‌లోని హిజ్బుల్లా గ్రూప్ మధ్య యుద్ధ వాతావరణం**

**హిజ్బుల్లాపై ఏ క్షణమైనా ఇజ్రాయెల్ దాడి చేయవచ్చునని వార్తలు**

**ఈ నేపథ్యంలో జాగ్రత్తగా ఉండాలంటూ కేంద్రం అడ్వైజరీ**




ఇజ్రాయెల్–లెబనాన్‌లోని హిజ్బుల్లా మధ్య యుద్ధ వాతావరణం నేపథ్యంలో భారతీయులకు కేంద్ర ప్రభుత్వం అడ్వైజరీని జారీ చేసింది. హిజ్బుల్లాపై ఏ క్షణమైనా ఇజ్రాయెల్ దాడి చేయవచ్చునని వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో లెబనాన్‌లోని భారతీయులు జాగ్రత్తగా ఉండాలని కేంద్రం సూచన చేసింది. బీరుట్‌లోని రాయబార కార్యాలయంతో టచ్‌లో ఉండాలని సూచించింది. లెబనాన్‌లోని భారతీయులు లేదా లెబనాన్‌కు వెళ్లాలనుకునే భారతీయులు తప్పనిసరిగా బీరుట్‌లోని రాయబార కార్యాలయంతో టచ్‌లో ఉండాలని ట్రావెల్ అడ్వైజరీని జారీ చేసింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా భారత రాయబార కార్యాలయం ట్వీట్ చేసింది. లెబనాన్ కార్యాలయం ఇ–మెయిల్ ఐడి: cons.beirut@mea.gov.in లేదా అత్యవసర ఫోన్ నంబర్ o96176860128 లలో సంప్రదించవచ్చునని సూచించింది. గోలన్ హైట్స్‌లోని ఫుట్‌బాల్ మైదానంలో జరిగిన రాకెట్ దాడిలో 12 మంది చిన్నారులు ప్రాణాలు కోల్పోయారు. ఇది హిజ్బుల్లా మిలిటెంట్ల పని అని ఇజ్రాయెల్ ఆరోపించింది. హిజ్బుల్లా మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని ఇజ్రాయెల్ హెచ్చరించింది. అయితే ఈ దాడులకు తాము కారణం కాదని హిజ్బుల్లా చెబుతోంది.

## శ్రీశైలం డ్యాం గేట్లు ఎత్తారు.. సాగర్ కు నీరు విడుదల



శ్రీశైలం ప్రాజెక్టుకు భారీ ఎత్తున వరద నీరు వచ్చి చేరటంతో డ్యామ్ గేట్లను ఎత్తారు అధికారులు. మూడు గేట్లను ఎత్తి నీటిని విడుదల చేస్తున్నారు అధికారులు. పది అడుగుల మేర గేట్లను ఎత్తి 80 వేల క్యూసెక్కుల నీటిని సాగర్ కు విడుదల చేస్తున్నారు . 55 వేల 605 క్యూసెక్కులు క్యూసెక్కుల ఇన్ ఫ్లో, 6744క్యూసెక్కుల అవుట్ ఫ్లో ఉన్నట్లు సమాచారం. 6, 7, 8వ గేట్లను ఎత్తారు అధికారులు. ఒక్కో గేటు నుండి 27వేల క్యూసెక్కుల నీరు విడుదల అవుతుందని తెలిపారు అధికారులు. శ్రీశైలం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312.5050 టీఎంసీలు కాగా, ప్రస్తుతం నీటి నిల్వ 135.7816టీఎంసీలు టీఎంసీలు ఉన్నట్లు తెలిపారు అధికారులు. పూర్తిస్థాయి నీటిమట్టం 590.00 అడుగులు కాగా, ప్రస్తుత నీటిమట్టం 512.40అడుగులు ఉన్నట్లు తెలిపారు అధికారులు. డ్యామ్ నీటి విడుదల దృశ్యాన్ని చూసేందుకు పర్యాటకులు ఆసక్తి చూపుతున్నారు. ఈ క్రమంలో దిగువ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు ఇరిగేషన్ అధికారులు.

## రెస్టారెంట్ లోనూ డ్రస్ కోడ్ ఉంటుందా.. ఇలాంటి దుస్తులు వేసుకుంటే ఎంట్రీ లేదా..?




ఇటీవల బెంగళూరులోని ఓ షాపింగ్ మాల్ లో గోచి కట్టుకొని వచ్చిన రైతును మాల్ లోకి అనుమతించకపోవటం ఎంత వివాదాస్పదమైందో అందరికీ తెలిసిందే. ఆ వివాదం మాల్ మూసివేతకు దారి తీసింది. తాజాగా అమెరికాలోని ఓ రెస్టారెంట్లో కూడా ఇలాంటి సంఘటన చోటు చేసుకుంది. ఒక మహిళ వేసుకున్న డ్రెస్ కారణంగా ఆమెను రెస్టారెంట్లో నుండి బయటకు పంపారు. సదరు మహిళ సోషల్ మీడియాలో పోస్ట్ చేయటంతో ఈ సంఘటన వెలుగులోకి వచ్చింది. మినీ మ్యాక్ అనే మహిళ తాను వేసుకున్న డ్రెస్ కారణంగా రెస్టారెంట్ లోకి అనుమతించలేదంటూ పేస్ బుక్ లో పోస్ట్ చేసింది. ఇదే డ్రెస్ వేసుకొని గతంలో చాలా సార్లు రెస్టారెంట్ కి వెళ్లానని, కానీ ఇప్పుడు అభ్యంతరం చెప్తున్నారంటూ పోస్ట్ లో చెప్పుకొచ్చింది. ఆ పోస్ట్ తో పాటు వీడియో కూడా షేర్ చేసింది మ్యాక్. ఆ వీడియోలో రెస్టారెంట్ ఓనర్ మ్యాక్ డ్రెస్ పట్ల అభ్యంతరం వ్యక్తం చేస్తున్నట్లు కూడా స్పష్టంగా అర్థమవుతోంది. సోషల్ మీడియాలో ఈ వీడియో వైరల్ అవ్వగా.. డ్రెస్ కారణంగా వివక్ష చూపటం సరికాదని కామెంట్ చేస్తున్నారు నెటిజన్స్.

## రియల్ ఎస్టేట్ వ్యాపారం పతనావస్థకు చేరుకుంది: కేపీ వివేకానంద

**నగరానికి కేటాయించిన బడ్జెట్ ఏమాత్రం సరిపోదన్న**

**భారీ వర్షాలు కురుస్తున్నా జీహెచ్ఎంసీ నిద్రావస్థలో ఉందని ఆరోపణ**

**కొత్త ప్రభుత్వానికి హనీమూన్ పీరియడ్ అయిపోయిందన్న ఎమ్మెల్యే**

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రియల్ ఎస్టేట్ వ్యాపారం పతనావస్థకు చేరుకుందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం నగరానికి కేటాయించిన బడ్జెట్ ఏమాత్రం సరిపోదన్నారు. భారీ వర్షాలు కురుస్తున్నా జీహెచ్ఎంసీ నిద్రావస్థలో ఉందని ఆరోపించారు. గతంలో చాలా కాలనీలను వరద ముంపు నుంచి తాము కాపాడామన్నారు. కానీ ప్రస్తుతం 17 ప్రాంతాలు డేంజర్ జోన్లో ఉన్నాయన్నారు. కొత్త ప్రభుత్వానికి హనీమూన్ పీరియడ్ అయిపోయిందని, ఇకనైనా పనులపై దృష్టి పెట్టాలని సూచించారు. ప్రభుత్వం పట్టించుకోకపోతే నాళాలు ఉప్పొంగి ఇళ్లలోకి వచ్చి ప్రమాదం జరిగే అవకాశముందన్నారు. నగరంలో ఇప్పుడు ట్రాఫిక్ సమస్య లేదని, ఇందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న చర్యలే కారణమన్నారు. తాము అధికారంలో ఉన్నప్పుడు 36 ప్రాజెక్టులను పూర్తి చేశామని తెలిపారు. మంత్రులు నగరంలో తిరిగితే గానీ గత ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏమిటో కనిపించదన్నారు.

CK చంద్ర కాంత్ NEWS తెలుగు దినపత్రిక

## మీ ఇంట్లో తులసి మొక్క ఎండిపోయిందా...

# అయితే ఇలా చేయండి...

హిందూ మతంలో తులసి మొక్కకు చాలా ప్రాముఖ్యత ఉంది. ప్రతి హిందూ ఇంటి ప్రాంగణంలో ఖచ్చితంగా తులసి మొక్క ఉంటుంది. అంతే కాదు తులసి మొక్కను అమ్మవారిగా భావించి పూజిస్తారు. ప్రతిరోజు ఉదయం నీరు పోస్తారు. ఒక్కోసారి ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా ఈ మొక్కలు ఎండిపోతాయి. కాబట్టి ఈ రోజు మనం మీ ఎండిన తులసికి జీవం పోసి పచ్చగా మార్చే హోం రెమెడీని తెలుసుకుందాం...

మీ వంటగదిలోని మసాలా దినుసుల్లో ఉండే ఓ మసాలా.. తులసి మొక్కకు కొత్త జీవితాన్ని ఇస్తుంది. ఈ మసాలా అనేక ఆయుర్వేద ఔషధాలతో పాటు ప్రతి కూరగాయలు ఆహారంలో ఉపయోగించబడుతుంది. ఈ సుగంధ ద్రవ్యం పేరు పసుపు. పసుపును సాధారణంగా కూరలు, పప్పు చేసినప్పుడు మనం వాడుతుంటాం. పసుపు వంటకు రుచితో పాటు.. మనకు ఆరోగ్యం కూడా అందిస్తుంది. అయితు ఇది మొక్కలకు కూడా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. మొక్క ఎదుగుదలకు పసుపు ఎంతో మేలు చేస్తుంది. మొక్క నేల ఎండిపోతుంటే, పసుపు పొడిని జోడించండి. దీని వల్ల నేల సారవంతంగా మారుతుంది. ఎండిపోయిన తులసి మొక్క మొదట్లో పసుపు కలిపితే మళ్లీ ఆకుపచ్చగా చిగురు వస్తుందని వ్యవసాయ నిపుణులు చెబుతున్నారు. పసుపు మొక్కలకు క్రిమి సంహారిణిగా పనిచేస్తుంది. తులసి మొక్కలో పురుగులు ఉంటే పసుపు వేయాలి.

వేసవి కాలంలో తులసి మొక్కలపై చీమలు దాడి చేస్తాయి. కాబట్టి పసుపును ఉపయోగించడం ద్వారా మొక్కను రక్షించవచ్చు. మీరు దాని ఆకులపై పసుపు నీటిని పిచికారీ చేయవచ్చు . మూలాలకు పసుపు పొడిని జోడించవచ్చు. దీంతో చీమలు పారిపోతాయి. మీ మొక్కలు కూడా కాపాడుకోవచ్చు.

# వర్షాలు పడుతున్నాయి.. జ్వరాలు, జలుబు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏంటీ



వర్షాకాలం వచ్చేసింది. ఇప్పుడిప్పుడే చిన్న జల్లులు కాస్తా.. వర్షాలుగా మారుతున్నారు. ఈ కాలంలో రోగనిరోధక శక్తి బలహీనపడుతుంది. వాతావరణంలో మార్పులు కూడా రావచ్చు. ఫ్లూ, దగ్గు, జలుబు లాంటి ఇతర వైరల్ ఇన్‌ఫెక్షన్లు రాకుండా వర్షాకాలంలో అదనపు జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యం. వాటిని నివారించేందుకు చిట్కాలు కూడా చాలానే ఉన్నాయి. వైరల్ ఇన్ఫెక్షన్లు, గొంతునొప్పి, దగ్గు, జలుబు మినహా దాదాపు ప్రతిదీ రుతుపవనాల్లో ఆహ్లాదకరంగా ఉంటుంది. వేడి, తాజా అనుభూతి నుంచి ఉపశమనంతో పాటు, రుతుపవనాలు ఈ వ్యాధులకు కారణమయ్యే చాలా సూక్ష్మజీవులను కూడా తీసుకువస్తాయి. వైరల్ జ్వరం అంటువ్యాధి, జ్వరం, సాధారణ ఫ్లూ, కడుపు సమస్యలు, స్వైన్ ఫ్లూ వంటి ఇన్ఫెక్షన్లకు ఈ కాలం మరింత దోహదం చేస్తుంది. వైరల్ ఇన్ఫెక్షన్ అత్యంత సాధారణ లక్షణం జ్వరం. జ్వరం అనేది సాధారణంగా మీ శరీరం ఒక రకమైన బ్యాక్టీరియా లేదా వైరల్ ఇన్ఫెక్షన్‌తో పోరాడటానికి ప్రయత్నిస్తున్నదనే సంకేతం. ఈ వర్షాకాలంలో వైరల్ ఇన్ఫెక్షన్‌లను అరికట్టడంలో సహాయపడే కొన్ని ప్రభావవంతమైన చిట్కాలేంటో ఇప్పుడు చూద్దాం.

**1. పరిశుభ్రత**

సరైన పరిశుభ్రత పాటించడం వల్ల వర్షాకాలంలో వైరల్ ఇన్ఫెక్షన్లను నివారించవచ్చు. భోజనానికి ముందు, తర్వాత, తుమ్ములు, దగ్గు, పెంపుడు జంతువులు, తోట పని, వాష్‌రూమ్‌ని ఉపయోగించడం లాంటి పనులు చేయడం సాధారణమైన విషయమే. కాబట్టి తినే ముందు, తర్వాత మీ చేతులను కడుక్కోవడం మర్చిపోకండి. అలాగే, బ్యాక్టీరియా వ్యాప్తి చెందకుండా ఉండటానికి మీరు మీ గాయాలు కాకుండా చూసుకోండి.

**2. ఇంట్లో వండిన ఆహారాన్ని తినండి**

మీరు తినే ఆహారమే,, మీకు వైరస్‌లు, ఇన్‌ఫెక్షన్‌లను కలిగిస్తుందన్న విషయం మర్చిపోకండి. వర్షాకాలంలో మీ రోగనిరోధక శక్తిని పెంచే ఆహారాన్ని తినడం మంచిది. ఈ కాలంలో బయటి ఆహారాన్ని తినడం మానుకోండి. ఇది చాలా సూక్ష్మక్రిములు సంతానోత్పత్తి చేయడంతో అపరిశుభ్ర వాతావరణంలో ఉండిపోయే అవకాశం ఉంది. వర్షాకాలంలో కట్ చేసిన పండ్లు, కూరగాయలను తినకుండా ఉండాలని కూడా సలహా ఇస్తారు.

**3. హైడ్రేటెడ్ గా ఉండండి**

మిమ్మల్ని మీరు బాగా హైడ్రేటెడ్ గా ఉంచుకోవడం అనేది మెరుగైన ఆరోగ్యానికి ఉత్తమ చిట్కా. ఇది ఎల్లప్పుడూ మీకు అనుకూలంగా పని చేస్తుంది. ఇది మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. అంతే కాకుండా ఇది వ్యాధులు రాకుండా చేస్తుంది, బరువు తగ్గడానికి సహాయం చేయడంతో పాటు, హైడ్రేటెడ్ గా ఉండడం వల్ల జెర్మ్స్, ఇన్ఫెక్షన్‌లతో పోరాడడంలో సహాయపడుతుంది.

**4. బాగా నిద్రపోండి**

ఆరోగ్యకరమైన రోగనిరోధక శక్తికి మంచి రాత్రి నిద్ర ముఖ్యం. నిద్రను కోల్పోవడం లేదా రోజుకు ఆరు గంటల కంటే తక్కువ నిద్రపోవడం వల్ల నిద్ర లేమికి దారి తీయవచ్చు. తద్వారా మీరు అలసిపోయినట్లు, అలసటతో ఉంటారు. ఇది మీ శరీరాన్ని బలహీనంగా చేస్తుంది. అంటువ్యాధులు, వైరల్ ఫీవర్‌ను అంటుకునే అవకాశం కూడా చాలా ఉంటుంది.

**5. కలుషితమైన నీటికి దూరంగా ఉండండి**

హైడ్రేటెడ్‌గా ఉండటం ఎంత ముఖ్యమో, నీరు స్వచ్ఛంగా, శుభ్రంగా ఉండేలా చూసుకోవడం కూడా చాలా ముఖ్యం.

**6. వంట చేయడానికి ముందు పండ్లు, కూరగాయలను కడగాలి**

సీజన్‌తో సంబంధం లేకుండా ఇది ఎప్పుడూ పాటించాల్సిన ఒక ముఖ్యమైన చిట్కా. వంట చేయడానికి ముందు, కూరగాయలు, పండ్లను బాగా కడగాలి. పండ్లు, కూరగాయలు మీ దగ్గరకు వచ్చే కన్నా ముందు, అవి దుమ్ము, ధూళి, హానికరమైన బ్యాక్టీరియాకు గురవుతాయి. ఇవి వైరల్ జ్వరం, ఇన్ఫెక్షన్‌లను కలిగిస్తాయి.

**7. జలుబు లేదా జ్వరంతో బాధపడుతున్నప్పుడు పంచుకోవడం మానుకోండి**

పైన చెప్పినట్లుగా, వైరల్ జ్వరం అంటువ్యాధి. మీరు ఇప్పటికే ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్నట్లయితే లేదా జలుబు లేదా దగ్గుతో బాధపడుతుంటే, మీ ఆహారం, పానీయాలను ఎవరితోనూ పంచుకోవద్దు. వ్యాధి సోకిన వ్యక్తి నుంచి ఆరోగ్యకరమైన వ్యక్తిగా మారడానికి కొన్ని సూక్ష్మక్రిములు మాత్రమే అవసరం.

**8. నివారణ కంటే నివారణ ఉత్తమం**

వర్షాకాలంలో మిమ్మల్ని మీరు రక్షించుకోండి. వేడి సూప్‌లు, పులియబెట్టిన ఆహారాలు, ఎండిన పండ్లు, గింజలు, ఆకు పచ్చని కూరగాయలు వంటి కొన్ని రోగనిరోధక శక్తిని పెంచే ఆహారాలతో మిమ్మల్ని మీరు ఆరోగ్యంగా ఉంచుకోండి. ఫ్లూ వ్యాక్సిన్‌ని పొందండి. మీ చుట్టూ ఉన్న ఇతరులను కూడా అదే విధంగా చేయమని ప్రోత్సహించండి.

# బరువు తగ్గాలి... లేకపోతే ఎన్ని సమస్యలో!

**200 కోట్లకు చేరువలో అధికబరువుతో బాధపడుతున్న వారి సంఖ్య**

**650 మిలియన్ల మంది ఊబకాయులే!**

**హార్ట్ డిసీజ్ లు, క్యాన్సర్లకు అధికబరువుతో లింకు**

**ఊబకాయులను వెంటాడే మధుమేహం!**



ఒబేసిటీ... అదే స్థూలకాయం! ప్రపంచవ్యాప్తంగా అనేకమందిని వేధిస్తున్న సమస్య. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) గణాంకాల ప్రకారం 2016 నాటికి ప్రపంచంలో 1.9 బిలియన్ల మంది అధిక బరువుతో బాధపడుతున్నారు. 2021 గణాంకాల ప్రకారం వారిలో 650 మిలియన్ల మంది ఊబకాయులేనట. 18 అంతకంటే ఎక్కువ వయసున్న వారిలో అధికబరువు, ఊబకాయంతో బాధపడుతున్నవారిని పరిగణనలోకి తీసుకుని డబ్ల్యూహెచ్‌ఓ ఈ నివేదిక రూపొందించింది. ఊబకాయం నివారణ, ఊబకాయులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆరోగ్య సంస్థ తాజాగా కార్యాచరణ రూపొందింది. బాడీ మాస్ ఇండెక్స్ (బీఎంఐ) 30 పాయింట్లు దాటితే వారిని ఊబకాయులుగా పరిగణిస్తారు. బీఎంఐ 25 పాయింట్ల నుంచి 30 పాయింట్ల మధ్య ఉంటే వారిని అధిక బరువుతో బాధపడుతున్నవారిగా భావిస్తారు. ఒబేసిటి బాధితులు బయటకు కనిపించని జబ్బుల బారినపడే ముప్పు అధికం అని డబ్ల్యూహెచ్‌ఓ పేర్కొంది. ఊబకాయం వల్ల శరీరంలోని అవయవాలు, కీలక వ్యవస్థలు ప్రభావితం అవుతాయి. ముఖ్యంగా, గుండెను ఇది బాగా దెబ్బతీస్తుందట. 2012లో చోటు చేసుకున్న హృద్రోగ, స్ట్రోక్ మరణాల్లో అత్యధికులు ఒబేసిటీతో బాధపడుతున్నవారేనని వెల్లడైంది. అధిక బీఎంఐ కలిగివున్న వారిలో కార్డియోవాస్కులార్ వ్యాధులు గుట్టుచప్పుడు కాకుండా పెరిగిపోతున్నట్టు గుర్తించారు. అంతేకాదు, ఈ ఒబేసిటీ రక్తంలో చక్కెర స్థాయులను కూడా ప్రభావితం చేస్తుంది. ఇది జీవక్రియలను అస్తవ్యస్తం చేయడం వల్ల మధుమేహం బారినపడే అవకాశాలు అత్యధికంగా ఉంటాయి. నడుం చుట్టూ ఉండే అదనపు కొవ్వు కారణంగా శరీరం ఇన్సులిన్ కు స్పందించే సామర్థ్యాన్ని కోల్పోతుంది. దాంతో కొవ్వులను, కార్బోహైడ్రేట్లను ప్రాసెస్ చేసే శక్తి తగ్గిపోతుంది. తద్వారా రక్తంలో చక్కెర స్థాయులు పెరిగిపోతాయి.

అంతేకాదు, అధిక బరువు, ఊబకాయం వల్ల శరీరంలోని ఎముకలు, కీళ్లపై అధిక భారం పడుతుంది. ఒబేసిటీ ఉన్నవారు ఆస్టియో ఆర్థ్రయిటిస్ బారినపడే అవకాశాలు ఎక్కువ. ముఖ్యంగా, ఒబేసిటీ వల్ల అనేక శరీర భాగాల్లో క్యాన్సర్ కారక కణజాలం పెరుగుతుంది. ఐసోఫేగస్, పేంక్రియాస్, పెద్ద పేగు, పురీషనాళం, రొమ్ము, కిడ్నీ, గాల్ బ్లాడర్, గర్భకోశ క్యాన్సర్లకు ఒబేసిటీకి సంబంధం ఉన్నట్టు అనేక పరిశోధనల్లో వెల్లడైంది. అటు, మహిళల్లో గర్భధారణ, ప్రసవం తదితర అంశాలను కూడా ఊబకాయం ప్రభావితం చేస్తుంది. గర్భం నిలవకపోవడం, గర్భవతుల్లో కనిపించే మధుమేహం, ప్రీఎక్లాంప్సియా వంటి దుష్పరిణామాలు కలుగుతాయి. అధికబరువు, ఒబేసిటీ బాధితులు శ్వాస సంబంధ సమస్యలతోనూ బాధపడుతుంటారు. వీరిలో పేరుకుపోయిన కొవ్వులు హృదయ కుహరం సరళతను తగ్గిస్తాయి. ఊపిరితిత్తులకు అనుసంధానమైన శ్వాసనాళాలను కుచించుకుపోయేలా చేస్తాయి. ఊబకాయం తగ్గించుకోవడానికి సరైన ఆహారం తీసుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం సులువైన మార్గాలు. చక్కెర, కొవ్వు ఉంటే ఆహారం పరిమితంగా తీసుకోవాల్సి ఉంటుంది. పప్పుధాన్యాలు, తృణధాన్యాలు, శుద్ధి చేయని ఆహార పదార్థాలు, ప్యాకేజ్డ్ ఫుడ్ కు దూరంగా ఉండాలి.

# యాశిక అందాల దాడి తట్టుకోగలమా



సాంప్రదాయ చీరలో మాళవిక చూడముచ్చటగా ఉంది



**హైదరాబాద్ పెన్ పవర్:** బుల్లితెర –వెండి తెర నటి యాషిక ఆనంద్ సుపరిచితమే. అమ్మడు రెండు చోట్లా దున్నేస్తుంది. సినిమాలు సినిమాలే...సీరియల్స్ సీరియల్సే అంటూ రెండు చేతులా సంపాదనే. ప్రస్తుతం అమ్మడి ఖాతాలో చాలా సినిమాలున్నాయి. అలాగని సోషల్ మీడియాని లైట్ తీసుకోలేదు. ఎప్పటికప్పుడు కొత్త కొత్త ఫోటోలతో యువతని ఆకర్షిస్తునే ఉంది. ఇన్ స్టా వేదికగా గ్లామర్ పరంగా తనదైన ముద్ర ఎప్పుడో వేసింది.

ఇప్పటికీ వేస్తూనే ఉంది. యాషిక నుంచి ఎలాంటి ఫోటో లీకైనా! లక్షల్లో వ్యూస్ రావాల్సిందే. ఆ రేంజ్ లో ఒంపుసొంపులతో అదరగొడుతుంది. తాజాగా మరో టెం...గ్ ఫోటోతో నెట్టింట్లోకి వచ్చేసింది. ఇదిగో ఇక్కడిలా తెలుపు వర్ణం డిజైన్ లో సెగలు పుట్టించే ఫోటోతో కుర్రాళ్లని కవ్వించేస్తుంది. అమ్మడి చబ్బీ ఫోజుకి అంతా ఫిదా అవతున్నారు. యశిక ముస్తాబైన విధానం.. నెక్ పై పూసల దండ..చేతికి ఎంపిక చేసుకున్న గాజులు అమ్మడిని మరింత అందంగా తీర్చిదిద్దాయి.

ప్రస్తుతం ఈ ఫోటో అంతార్జాలంలో వైరల్ గా మారింది. యశిక బ్యూటీకి యువత ఫిదా అవుతుంది. అమ్మడికి కోలీవుడ్ నుంచే వీరాభిమానులున్నారకుంటే పొరబడినట్లే..అంతకు మించిన ఫాలోయింగ్ టాలీవుడ్ లోనూ ఉంది. బ్యూటీ %--%నోటా%--% సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. కానీ ఆ సినిమా ఆశించిన ఫలితాన్ని సాధించలేదు. ఆ తర్వాత ఇక్కడ అవకాశాలు రాలేదు.

ప్రస్తుతం కోలీవుడ్ లో ఫుల్ బిజీగా ఉంది. ఏడేళ్ల కెరీర్ లో ఏన్నడు లేనంత బిజీగా సినిమాలు చేస్తోంది. ప్రస్తుతం ఆరు సినిమాలు సెట్స్ లో ఉన్నాయి. కొత్త ప్రాజెక్ట్ లు లైన్ లోకి తెస్తోంది. ఛాన్స్ ఇస్తే మళ్లీ టాలీవుడ్ లో కి కంబ్యాక్ అవ్వాలని ప్రయత్నాలు చేస్తుంది. కానీ ఆ ఛాన్స్ మాత్రం రావడం లేదు.



నేహా మాలిక్: ఆమె ఆకర్షణతో హృదయాలను మండించడం

# చిట్టి గౌనులో సుహానా హొయలు



**హైదరాబాద్ పెన్ పవర్:** జోయా అక్తర్ 'ది ఆర్చీస్' నెట్ ఫ్లిక్స్‌లో స్ట్రీమింగుకి రెడీ అవుతున్న సంగతి తెలిసిందే. సమయం దగ్గర పడుతున్న కొద్దీ ఇందులో నటించిన నటవారసులు సుహానాఖాన్–ఖుషీ కపూర్–అగస్త్య నందా తదితరులు ప్రమోషన్స్ అదరగొడుతున్నారు. ఇప్పటికే సుహానా ఖాన్ వరుస ఫోటోషూట్లు అంతర్జాలాన్ని హీటెక్కిస్తున్నాయి. ఖాన్ డాటర్ ఇంటర్వ్యూల్లో ఎంతో తెలివిగా మాట్లాడుతోంది. ఆలియా భట్ లాంటి ఇమేజ్ ఉన్న స్టార్ ని పొగిడేసి మీడియా అటెన్షన్ ని తనవైపునకు తిప్పేసుకుంది. రకరకాల కారణాలతో ది ఆర్చీస్ కి ప్రమోషన్ తగ్గకుండా చేయడంలో సుహానా పెద్ద సక్సెసైంది.

ఇంతలోనే ఇప్పుడు సుహానా కొత్త ఫోటోషూట్ హాట్ టాపిక్ గా మారింది. డార్క్ నేవీ బ్లూ మిడ్డీలో సుహానా అమాంతం హీట్ పెంచేసింది. చిట్టి గౌనులో సుహానా థై సొగసుల ఎలివేషన్ యువతరంలో చర్చగా మారింది. ది ఆర్చీస్ లో తన పాత్ర ప్రవర్తనకు తగ్గట్టుగానే, విభిన్నమైన టీనేజ్ టెంప్టేషన్ దుస్తులను ఫోటోషూట్ల కోసం సుహానా ఎంపిక చేసుకుంటోంది. గ్లామర్ ఎలివేషన్ కి ఆస్కారం ఉన్న అల్ట్రా మోడ్రన్ ఔట్ ఫిట్ లోను సుహానా ఎంతో సౌకర్యంగా కనిపిస్తోంది. ఇప్పటికే తండ్రికి తగ్గ తనయగా గ్లామ్ అండ్ గ్లిజ్ ప్రపంచంలో నెమ్మదిగా ఎలా దూసుకెళ్లాలో నేర్చేసుకుంటోంది. ప్రస్తుతం సుహానా మిడీ లుక్ అంతర్జాలంలో వైరల్ గా మారుతోంది. జోయా అక్తర్ చిత్రంతో బాలీవుడ్‌లోకి అడుగుపెడుతున్న సుహానా ఖాన్, వేదంగ్ రైనా, ఖుషీ కపూర్, అగస్త్య నందా, డాట్, యువరాజ్ మెండా, మిహిర్ అహుజా ఇటీవల ప్రమోషన్స్ కోసం ఎటువంటి అవకాశాన్ని విడిచిపెట్టడం లేదు. ఈ యువతరం నటీనటులు సోషల్ మీడియాల్లో ఎంతో యాక్టివ్ గా ప్రమోషన్స్ సాగిస్తున్నారు. టీవీ చానెళ్ల లైవ్ లు, న్యూస్ పేపర్ల ఇంటర్వ్యూలకు అనుకూలంగా ఉన్నారు. ఇక ది ఆర్చీస్ తోనే సుహానా ఖాన్, వేదాంత్ గాయకులుగా అరంగేట్రం చేయడం చర్చనీయాంశంగా మారింది.

**అతడితో ప్రేమలో పడిందా?**

ది ఆర్చీస్ నెట్ ఫ్లిక్స్ సిరీస్ లో నటిస్తున్న క్రమంలో కోస్టార్ అగస్త్య నందాతో ఖాన్ డాటర్ సుహానా ఖాన్ ఎంతో సన్నిహితంగా మెలగడం రకరకాల చర్చలకు తావిచ్చింది. అగస్త్య–సుహానా జంట ప్రేమించుకుంటున్నారని ఇద్దరూ ఒకరిని విడికి ఒకరు ఉండలేకపోతున్నారని, ఈ ఇద్దరి ప్రేమాయణం ఇంట్లో కూడా తెలుసు, కాబట్టి వారికి కూడా ఇష్టమేనని కూడా ప్రచారం సాగింది. అయితే ఈ జంట ఇతర జంటల్లానే తమ ప్రేమాయణాన్ని అంగీకరించలేదు. అలాగని తిరస్కరంచనూ లేదు.